Bhavani Publication Trust
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
ప్రజా TV PRAJA TELEVISION The People's Favour
మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి
8309979541
ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 252 | హైదరాబాద్ | సోమవారం 27 జూలై 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-
Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR

# జెన్‌జీ.. కేటీఆర్‌తో కనెక్ట్!

## వారితో సమానంగా సోషల్‌మీడియాలో తరచూ వారితో ఇంట్రాక్షన్ అవుతున్న నేత

మరో పక్క ప్రభుత్వానికి పక్కలో బల్లెం

మాటల తూటలతో సర్కారు ఉక్కిరిబిక్కిరి..

వచ్చే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా అడుగులు

అన్ని వర్గాల మద్దతు పొందుతున్న యువనేత

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో ముందస్తు ప్రణాళికతో సాగుతున్నారు. జెన్‌జీ పవర్ ఏమిటో ఆయన ముందే పసిగట్టారు. ఢిల్లీలో జెన్‌జీ ఉద్యమం చేపట్టకముందే రాష్ట్రంలో అసలు జెన్‌జీ మనసులో ఏముందో తెలుసుకునేందుకు ఆయన తరచూ వారితో కనెక్ట్ అయ్యారు. కళాశాలలు.. టెకీలతో సమావేశాలు నిర్వహించి వారి మనసులో స్థానం సంపాదించారు. తాజాగా ఢిల్లీ ఆందోళనలకు మద్దతుగా ఇందిరా పార్క్ వేదికగా యువతతో కలిసి ఆయన చేసిన ధర్నా అటు ఢిల్లీ పెద్దలను, ఇటు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆలోచనలో పడేసింది.**




(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

ఆ ధర్నాకు పెద్ద ఎత్తున యువత హాజరై ఇంకా తాము కేటీఆర్ వెంటే ఉన్నామనే సంకేతాలు ఇచ్చారు. ఢిల్లీలో జెన్‌జీ యువత నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీని నిరసిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలనే డిమాండ్‌తో వీధుల్లోకి వచ్చి ఆందోళన చేస్తున్న నేపథ్యంలో జీవితంలో ఎవరైనా ప్రధాన మలుపుగా భావించే యాభైవ పుట్టిన రోజు వేడుకలకు సైతం దూరంగా ఉండి జెన్‌జీతో కలిసి ధర్నా చేయడంతో వారి గుండెలకు మరింత దగ్గరయ్యారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ఇక యువత సాధించిన విజయంపై ట్విట్ చేస్తూ.. రాజకీయ నాయకులు లేదా అధికారంలో ఉన్నవారి కంటే ప్రజాశక్తి, ముఖ్యంగా యువశక్తే అత్యంత శక్తివంతమైనదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. తన అధికారిక 'ఎక్స్' ఖాతా వేదికగా శనివారం కేటీఆర్ స్పందిస్తూ.. 'అధికారంలో ఉన్న వ్యక్తుల కంటే ప్రజల శక్తే ఎల్లప్పుడూ గొప్పది' అని వ్యాఖ్యానించారు. దీనికి జెన్ జీ(నేటి తరం యువత) అని హ్యాష్‌ట్యాగ్ జతచేశారు. దేశ యువత సాధిస్తున్న విజయాలు, చూపుతున్న చైతన్యాన్ని ఉద్దేశిస్తూ కేటీఆర్ చేసిన కామెంట్.. ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. ప్రజాస్వామ్యంలో ఎంతటి శక్తివంతమైన నాయకులైనా లేదా ప్రభుత్వాలైనా ప్రజల ఆకాంక్షలకు, వారి నిర్ణయానికి లొంగాల్సిందేనని, ప్రజాశక్తి ముందు ఏ అధికారమూ నిలబడలేదని కేటీఆర్ ఈ వ్యాఖ్యల ద్వారా స్పష్టంచేశారు. కేటీఆర్ ట్వీట్‌కు నెటిజన్లు, ముఖ్యంగా యువత నుంచి విశేష స్పందన వస్తున్నది. ప్రజాస్వామ్యానికి అసలైన బలం ప్రజలే.. అని పేర్కొంటూ నెటిజన్లు ఈ పోస్ట్‌ను రీ ట్వీట్లతోపాటు కామెంట్లు పెడుతున్నారు.

### సర్కారుపై మాటల తూటాలు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అధికార కాంగ్రెస్ పార్టీని ఒంటి చేత్తో ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారు. తన మాటల తూటాలతో అధికార పార్టీ డైలమాలో పడేసేలా చేస్తున్నారు. కాళేశ్వరంపై అధికార పార్టీ సవాళ్లు విసిరినప్పుడు వాటికి ప్రతిసవాల్ చేసిన విషయం తెలిసిందే. ఈ సవాళ్ల ప్రతిసవాళ్ల విషయంలో బీఆర్ఎస్ పై చేయి సాధించడం వెనుక కేటీఆర్ వాగ్ధాటితో పాటు ఆయనలోని పోరాట పటిమను, తెలంగాణ కోసం బీఆర్ఎస్ చేసిన పోరాటాన్ని మరోసారి తలపించింది. ఇక తాజాగా సీఎం రేవంత్‌రెడ్డి గ్లోబరీనా సంస్థ వ్యవహారంలో చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ తీవ్ర స్థాయిలో సమాధానం ఇచ్చారు. దీనిపై సీఎంకు డిఫమేషన్ నోటీసు పంపించారు. ఇలా ప్రతి విషయంలోనూ కేటీఆర్ ప్రభుత్వాన్ని సవాల్ చేస్తూ ప్రశ్నిస్తున్నారు.

### వచ్చే ఎన్నికలే లక్ష్యంగా..

రానున్న ఎన్నికల్లో మళ్లీ బీఆర్ఎస్‌ను అధికారంలోకి తీసుకువచ్చేందుకు కేటీఆర్ రోజువారీ కార్యక్రమాలు చేపడుతున్నారు. జిల్లాల్లో పర్యటిస్తూ కార్యకర్తలను, ప్రజలను కలుస్తున్నారు. బూత్ స్థాయిలో పార్టీని, కార్యకర్తలను పునరుత్తేజం చేస్తున్నారు. ఆయన చేస్తున్న పర్యటనలు, కార్యక్రమాలు తెలంగాణ ప్రజల్లో మంచి ఫలితాలను ఇస్తున్నాయి.



# నౌకపై దాడి.. ఇద్దరు భారతీయుల గల్లంతు

న్యూఢిల్లీ, జూలై 26: ఉక్రెయిన్‌కు చెందిన ఒడెసా పోర్టు దగ్గర భారతీయ నావికులున్న వాణిజ్య నౌకపై దాడి జరిగింది. ఈ ఘటనలో ఇద్దరు భారతీయులు సురక్షితంగా బయటపడగా, మరో ఇద్దరి జాడ తెలియడం లేదు. నల్ల సముద్రంలో ఒడెసా ఓడరేవు వద్ద 'ఎంవీ ఏజీఎన్ రాగ్నర్' మర్చంట్ అనే నౌకపై శనివారం ఈ దాడి జరిగినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ ఘటనపై ఉక్రెయిన్‌లోని భారతీయ రాయబార కార్యాలయం స్పందిస్తూ దాడి జరిగిన సమయంలో నౌకలో నలుగురు భారతీయులు ఉన్నట్లు పేర్కొంది. ఇద్దరు గల్లంతయ్యారని, మరో ఇద్దరు సురక్షితంగా ఉన్నట్లు తెలిపింది. గల్లంతైన సిబ్బంది కోసం విస్తృత గాలింపు చర్యలు చేపట్టినట్లు కీవ్‌లోని భారతీయ రాయబార కార్యాలయం పేర్కొంది. ఇందుకోసం ఉక్రెయిన్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నట్లు స్పష్టం చేసింది. కాగా నలుగురు భారతీయులు ఎవరన్న వివరాలను బహిరంగపర్చలేదు.



# నేడు కీలక బిల్లు లోక్‌సభ ముందుకు..

పేపర్ లీక్‌ల నియంత్రణకు కేంద్రం కఠిన చట్టం

'పబ్లిక్ ఎగ్జామినేషన్స్ సవరణ బిల్లు- సిద్ధం

ఉన్నతస్థాయి టాస్క్‌ఫోర్స్

నందన్ నిలేకని నేతృత్వంలో ఆరుగురు సభ్యులతో..

విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటే జైలుకే

ప్రధాని మోదీ కీలక ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 26: దేశవ్యాప్తంగా విద్యార్థుల్లో ఆందోళనకు కారణమైన నీట్, ఇతర నియామక పరీక్షల పేపర్ లీకేజీ ఘటనల నేపథ్యంలో కేంద్ర ప్రభు త్వం సరికొత్త వ్యూహంతో సిద్ధమైంది. ప్రభుత్వ ఉద్యోగాలు, ఉన్నత విద్య ప్రవేశ పరీక్షల్లో అక్రమాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపేలా తీసుకువస్తున్న'పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫె యిర్ మీన్స్) సవరణ బిల్లు

- మిగతా 2వ పేజీలో

# జై జవాన్.. జై కిసాన్.. జై 'యువ'

- ఈ నినాదంతోనే కాంగ్రెస్ పార్టీ ప్రజల్లోకి వెళుతుంది
- జాతీయ మీడియాతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- పార్లమెంట్‌లోకి రావడానికి, చట్టాలు చేయడానికీ యువత సిద్ధంగా ఉంది
- ఎన్నికల్లో పోటీ చేసే వయసును తగ్గించాలి
- వయోపరిమితి తగ్గింపుపై చర్చ జరగాలి
- రాహుల్‌గాంధీ కోరినట్టు జరగకపోతే యువశక్తి మరో ఉద్యమం చేపడుతుందని హెచ్చరిక



హైదరాబాద్: వికసిత్ భారత్ 2047, సబ్‌కా సాథ్ సబ్‌కా వికాస్ వంటి నినాదాలతో మాత్రమే మార్పు రాదని, యువశక్తిని సరైన దిశలో నడిపించి దేశ భవిష్యత్తుతో వారిని అనుసంధానం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. అందులో భాగంగానే ఒకప్పుడు 'జై జవాన్, జై కిసాన్' అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లిన కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు 'జై జవాన్, జై కిసాన్, జై యువ' అనే నినాదంతో ముందుకెళుతుందని చెప్పారు. యువశక్తి ఇక రోడ్లపై పోరాడటమే కాదు, పార్లమెంట్‌లోకి రావడానికీ సిద్ధంగా ఉందని, చట్టాలను కేవలం పాటించడానికే కాదు, రూపొందించడానికీ సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. వర్షాకాల సమావేశాల్లో

- మిగతా 2వ పేజీలో

# జెన్ జీ వైపే చూపు

**మరో ప్రపంచం, మరో ప్రపంచం, మరో ప్రపంచం పిలిచింది!.. పదండి ముందుకు, పదండి త్రోసుకు! అంటూ దేశంలోని యువత ఇప్పుడు కదం త్రొక్కుతూ, పదం పాడుతూ మరో ప్రపంచంవైపు అడుగులేస్తోంది. నెత్తురు మండించుకుంటూ, శక్తులు నింపుకొంటూ ప్రభంజనం వలె, ప్రళయఘోష వలె కదులుతోంది. దేశ భవిష్యత్ యువతరం చేతుల్లోనే ఉందనే స్ఫూర్తిని రగిలించిన భగత్‌సింగ్ మొదలు అంబేద్కర్ వరకు ఎందరో మహానుభావులను ఆదర్శంగా తీసుకుంటున్నది.**




**యువ నాయకత్వానికి పెద్దపీట వేసేందుకు సిద్ధమవుతున్న రాజకీయ పార్టీలు**

దేశ నిర్మాణంలో కేవలం భాగస్వా ములం మాత్రమే కాదు, మార్పును తీసుకొచ్చే గొప్ప శక్తి తమలో ఉందని జెన్ జీకి అవగతమైంది. తమ హక్కులను, ఆకాంక్షలను ప్రభుత్వాలు, పాలకులు నెరవేర్చపోతే పోరాడి సాధించుకోవచ్చుననే విషయం స్పష్టమైంది. దేశ రాజధానిలో సంచలనం సృష్టించిన కాక్రోచ్ ఉద్యమమే దీనికి నిదర్శ నం. ఢిల్లీలో ప్రారంభమైన ఈ ఉద్యమం దేశవ్యాప్తంగా యువతలో తీవ్ర చర్చకు దారితీయడంతో పాటు తమ సమస్యల పరిష్కారం కోసం కుల, మత, ప్రాంతాలకు అతీతంగా నడుం బిగించేలా చేసింది. దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు తమ వైపు చూసేంతగా ఈ జెన్ జీ ఉద్యమం ప్రభావం చూపింది. అయితే ఈ ఉద్యమం తర్వాత యువతలో రాజకీయాలపై ఆసక్తి మరింత పెరిగిందనే చర్చ కూడా సాగుతోంది. కేవలం ఓటర్లుగానే కాకుండా, విధాన రూపకల్పనలోనూ, రాజకీయ నాయకత్వంలోనూ తమ పాత్ర ఉండాలనే ఆకాంక్ష యువతలో పెరుగుతోందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో రాబోయే రోజుల్లో దేశ రాజకీయాల్లో యువత కీలక పాత్ర పోషించే అవకాశం ఉంటుంది. అందుకే పార్టీలన్నీ యువత ఆకాంక్షలు నెరవేర్చడం, వారిని ఆకర్షించడంపై ప్రధానంగా దృష్టి పెట్టాయి.

యువశక్తికి చట్టసభల్లోనూ అవకాశం కల్పించాలనే చర్చ దేశ రాజకీయాల్లో కొత్త దిశగా సాగుతోంది. 18 ఏళ్లకే ఓటు

- మిగతా 2వ పేజీలో

# ఎల్జీబీటీ కమ్యూనిటిపై మోహన్ భగవత్ కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్: ఎల్జీబీటీక్యూపై ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎల్జీబీటీక్యూ వ్యక్తులు ఎప్పుడూ భారతీయ సమాజంలో అంతర్భాగం గానే ఉన్నారని, వారిని బహిష్కరించడం కాకుండా గౌరవం, ఆమోదం తెలపాలని అన్నారు. హైదరాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మోహన్ భగవత్ ఈ విధంగా మాట్లాడారు. భారతీయ సంప్రదాయాలు చాలాకాలం క్రితమే వీరిని గుర్తించాయని సమాజంలో వాటికి తగిన స్థానం కల్పించాయని ఆయన పేర్కొన్నారు. మోహన్ భగవత్ మాట్లాడుతూ.."ఎల్జీబీటీక్యూ కమ్యూనిటీలన్నీ సమాజం లో ఉన్నాయి. ఇటువంటి స్వభావాలు సమాజంలో సహజంగానే కనిపిస్తాయి. కొన్ని పుట్టుకతోనే ప్రకృతిసిద్ధంగా వస్తే, మరికొన్ని మనుషుల ఆలోచనా విధానం లేదా శారీరక ధోరణుల కారణంగా ఏర్పడ తాయి. కమ్యూనిటీ సభ్యులను ఎట్టి పరిస్థితుల్లోనూ వెలివేయకూడదని ఆయన స్పష్టం చేశారు. మన సంప్రదాయం వారి ఉనికిని అంగీకరిస్తుంది. వారు కూడా మనుషులే, వారికి జీవించే హక్కు ఉంది. వారిని సమాజం నుంచి బహిష్కరించలేదు; విశాలమైన మన సామాజిక జీవన విధానంలో వారికి కూడా ఒక స్థానం ఉంది" అని తెలిపారు. భారతీయ సమాజం అటువంటి వర్గాల పట్ల పక్షపాతంతో వ్యవహరించకుండా చారిత్రాత్మ కంగా మానవతా దృక్పథాన్నే అనుసరించిందని ఆయన తెలిపారు. నేటికీ వారికి స్వంత దేవతలు, పుణ్యక్షేత్రాలు ఉన్నాయని కుంభమేళాలో పాల్గొనే మహామండలేశ్వ రులు కూడా వీరున్నారని ఆయన గుర్తుచేశారు. భారతీయ సమాజం సాంప్రదాయబద్ధంగా ఈ అంశాన్ని ఎప్పుడూ నిశ్శబ్దంగా, అత్యంత సానుకూల దృక్పథంతో అర్థం చేసుకుంటూ వారిని సమాజంలో అంతర్భాగంగానే చూసిందని ఆర్ఎస్ఎస్ చీఫ్ అన్నారు. సమలింగ సంపర్కం,

- మిగతా 2వ పేజీలో

# ఎల్జీబీటీ కమ్యూనిటిపై మోహన్ భగవత్ కీలక వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి)

ఎల్జీబీటీక్యూ కమ్యూనిటీ గురించి మోహన్ భగవత్ బహిరంగంగా మాట్లాడటం ఇదే మొదటిసారి కాదు. 2023 జనవరిలో ఆర్ఎస్ఎస్ అనుబంధ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. ఎల్జీబీటీక్యూ వ్యక్తులు ఇతరులలాగే జీవించే హక్కు ఉన్న మనుషులు కాబట్టి, వారికి సొంత వ్యక్తిగత, సామాజిక స్థలం ఉండాలి" అని పేర్కొన్నారు. హిందూ గ్రంథాలు, పురాణాలను ఉదాహరణగా చూపుతూ, భారతీయ నాగరికత వారిని సామాజికంగా వెలివేయకుండా చారిత్రాత్మకంగా ఆమోదించిందని ఆయన వాదించారు. పెద్దల అంగీకారంతో కూడిన స్వలింగ సంబంధాలను 2018లో భారత సుప్రీంకోర్టు భారతీయ శిక్షాస్మృతి (ఖాజ)లోని సెక్షన్ 377ను కొట్టివేసి నేరరహితం చేసింది. అయితే, స్వలింగ వివాహాలు, ఎల్జీబీటీక్యూం వర్గాలు కోరుతున్న అనేక ఇతర హక్కులు ఇప్పటికీ చట్టపరమైన గుర్తింపు పొందలేదు. స్వలింగ సంపర్కాన్ని సంచలనాత్మకంగా మార్చకూడదని, అది సమాజంలో ఒక సహజ వాస్తవమని భగవత్ గతంలో కూడా చెప్పారు. 2019 అక్టోషన్‌లో జరిగిన పుస్తకావిష్కరణ కార్యక్రమంలో మహాభారతంలోని శిఖండి వంటి పాత్రలను ఉదాహరణగా చూపుతూ, భారతీయ సమాజంలో లైంగిక వైవిధ్యం చాలా కాలంగా ఉందని ఆయన వాదించారు. "దీనిపై అనవసరమైన రాద్ధాంతం చేయడం సహాయపడదు" అని, కాలంతో పాటు సమాజం కూడా పరిణామం చెందాలని ఆయన అన్నారు.



## బుల్లెట్ వేగంతో ప్రగతి

- తెలంగాణ అభివృద్ధికి హైస్పీడ్ రైళ్లు దోహదం
- రవాణా రంగంలో భారీ మార్పులకు నాంది
- రాష్ట్రంలో రైల్వే అభివృద్ధికి కేంద్రం భారీగా నిధులు
- కొమురవెల్లి క్షేత్రంలో రూ.40 కోట్లతో రెండో ప్లాట్‌ఫాం
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి
- కొమురవెల్లిలో రైల్వేస్టేషన్ ప్రారంభించిన మంత్రి
- పాల్గొన్న కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ రఘునందన్‌రావు

సిద్దిపేట,/కొమురవెల్లి /చేర్యాల, జూలై 26 : బుల్లెట్ ట్రైన్లు రాష్ట్ర అభివృద్ధిలో గేమ్‌చేంజర్‌గా మారనున్నాయని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. దేశంలో ఏడు బుల్లెట్ ట్రైన్లు మంజూరు కాగా, వాటిలో రెండు రైళ్లను కేం ద్రం తెలంగాణకే కేటాయించిందన్నారు. వీటి రాకతో భవిష్యత్తులో తెలంగాణ రూపురేఖల మారబోతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. నూతనంగా నిర్మించిన సిద్దిపేట కొమురవెల్లి పుణ్యక్షేత్రం రైల్వే స్టేషన్‌ను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌తో కలిసి ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో రైల్వే మౌలిక వసతుల విస్తరణకు కేంద్రం అధిక ప్రాధాన్యమి స్తుందన్నారు. హైదరాబాద్ నుంచి యాదగిరిగుట్ట వరకు ఎంఎంటీఎస్ పొడిగింపునకు కేంద్రం రూ.500 కోట్లు మంజూరు చేసిందని, రాష్ట్రం త్వరగా భూసేకరణ పూర్తి చేస్తే పనులు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. కాజీపేటలో రైల్వే కోచ్, ఇంజిన్ల తయారీ పరిశ్రమ ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామన్నారు. పరిశ్రమ అందుబాటులోకి వస్తే వేలాదిమంది కార్మికులకు ఉపాధి లభిస్తుందన్నారు. కొమురవెల్లి పుణ్యక్షేత్రం రైల్వేస్టేషన్‌లో రూ.40 కోట్లతో రెండో ప్లాట్ ఫామ్ నిర్మిస్తామని, మనోహరాబాద్ – రైల్వే లైన్ ను త్వరగా పూర్తి చేసి 2027లోగా వేములవాడ ఆలయానికి అనుసంధానం చేస్తామని చెప్పారు. కొమురవెల్లి మల్లన్న బ్రహ్మోత్సవాల సమయంలో అదనపు రైళ్లు నడుపుతామని, రైళ్ల సమయాలో మార్పులు చేస్తామని హామీ నిచ్చారు. 2047లోగా భారత్‌ను అభివృద్ధి చెందిన దేశాల సరసన చేర్చేందుకు ప్రధాని నరేంద్రమోదీ కృషి చేస్తున్నారని వెల్లడించారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు, ప్రాంతాలను అభివృద్ధి చేసి వికసిత్ భారత్ దిశగా పయనించడానికి మోదీ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. అనంతరం డెమో రైల్‌ను జెండా ఊపి ప్రారంభించారు.

### పదేళ్లలో రూ.36,286 కోట్లు : కేంద్ర మంత్రి బండి సంజయ్

తెలంగాణలో రైల్వే అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు కేంద్రం భారీగా నిధులు కేటాయిస్తుందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. సవంత్సరానికి రూ.5,454 కోట్ల చొప్పున, గడిచిన పదేళ్లలో రూ.36,286 కోట్లు ఖర్చు చేసిందన్నారు. యూపీఏ హయాంలో ఏటా కేవలం రూ. 258 కోట్లు మాత్రమే కేటాయించిందని పేర్కొన్నారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. ఒక ప్రాంతం అభివృద్ధి చెందాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయాలకు అతీతంగా కలిసికట్టుగా పనిచేయాలని అభిప్రాయపడ్డారు. కొమురవెల్లి ఆలయానికి వచ్చే లక్షలాది మంది భక్తుల సౌకర్యార్థం ఇక్కడ రైల్వే స్టేషన్ నిర్మాణం ఆవశ్యకమని తెలిపారు. గతంలో స్థానిక నాయకులు, మాజీ ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేసిన వినతులను గుర్తించి ప్రాజెక్టును ముం దుకు తీసుకెళ్లినందుకు రైల్వేశాఖ మంత్రివర్గానికి ధన్యవాదాలు తెలియజేశారు. జనగా మ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ కొమురవెల్లి క్షేత్రం పేరుతో రైల్వే స్టేషన్ ప్రారంభం కావడం నియోజకవర్గ ప్రజలకు, మల్లన్న భక్తులకు ఆనందదాయకమని, చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు. ఈ రైల్వే స్టేషన్ ద్వారా గజ్వేల్, సిద్దిపేట, కొమురవెల్లి, సిరిసిల్ల ప్రాంతాలకు మెరుగైన అనుసంధానం ఏర్పడుతుందని తెలిపారు. బీఆర్ఎస్ హయాం లో ఎలాంటి అవాంతరాలు లేకుండా భూసేకరణను వేగంగా పూర్తి చేయడం వల్లే నేడు ఈ చారిత్రాత్మక ఘట్టం సాధ్యమైందని ఎమ్మె ల్యే గుర్తు చేశారు. నాటి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, రైల్వే శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మెదక్ ఎంపీ రఘునందన్‌రావు, ఎమ్మెల్సీలు అంజిరెడ్డి, పింగళి శ్రీపాల్‌రెడ్డి, రైల్వే అధికారులు పాల్గొన్నారు.

### స్థానిక సంస్కృతి, చరిత్ర ఆధారంగా రైల్వే లైన్లు

ప్రధాని మోదీ సహకారంతో జాతీ య రహదారులు, రైల్వే లైన్లు అభివృద్ధి చేస్తున్నామని మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. తెలంగాణలో ఏకకాలంలో 42 రైల్వే స్టేషన్లు పూర్తి చేయడం గొప్ప విషయమన్నారు. స్థానిక సంస్కతి, చరిత్ర ఆధారంగా ప్రాధాన్యత క్రమంలో ఆయా జిల్లాల్లో రైల్వే లైన్లు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు. హైదరాబాద్ ముంబై, బెంగళూరు, హైదరాబాద్ అమరావతి వరకు వరకు నడిచే బుల్లెట్ రైళ్లు గేమ్ చేంజర్లుగా నిలవనున్నట్లు తెలిపారు. అలాగే రాష్ట్రంలో ఐదు వందే భారత్, ఆరు అమృత్ రైళ్లను తీసుకువస్తున్నామని మంత్రి వెల్లడించారు. వరంగల్‌లో కోచ్ ఫ్యాక్టరీ వందేభారత్ రైళ్లను కూడా తయారు చేసే సామర్థ్యంతో ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. కొమురవెల్లి మల్లన్న సన్నిధికి కారులో వెళ్లాలంటే రూ.10,000 ఖర్చు అవుతుందని, ఇది పేద, మధ్యతరగతి ప్రజలకు భారంగా ఉందన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన రైల్వేస్టేషన్‌తో కేవలం 20 రూపాయల ఖర్చుతోనే భక్తులకు మల్లన్న ఆలయానికి చేరుకోవచ్చన్నారు. అంతకుముందు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కొమురవెల్లి రైల్వే స్టేషన్‌లో రైలు ఎక్కి గజ్వేల్‌లో దిగారు.

# జెన్ జీ వైపే చూపు

(మొదటి పేజీ తరువాయి)

హక్కు ఉన్న యువతకు, 21 ఏళ్లకే అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పించాలనే ప్రతిపాదన తెరపైకి వస్తుంది. ఈ ప్రతిపాదన అమలైతే జెన్ -జీ రాజకీయాల్లోకి మరింత వేగంగా అడుగుపెట్టే అవకాశం ఉండటమే కాకుండా, విద్యా ర్థి ఉద్యమాలు, యువజన నాయకత్వం నేరుగా చట్టసభల్లోకి చేరే మార్గం సుగమమయ్యే అవకాశముంది. దేశవ్యాప్తంగా యువ ఓటర్ల ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికలో యువతకు అధిక ప్రాధాన్యం లభించ డం, భారత రాజకీయాల్లో కొత్త తరం నాయకత్వానికి మార్గం సుగమం కావడం వంటి అంశాలపై చర్చ దేశవ్యాప్తంగా ఆసక్తిని రేకెత్తిస్తోంది. దేశంలో ప్రతి ఎన్నికతో యువ ఓటర్ల ప్రభావం మరింత పెరుగుతోంది. 18 నుంచి 29 ఏళ్ల మధ్య వయస్సు గల ఓటర్లు అనేక నియోజకవర్గాల్లో విజయం ప్రభావితం చేసే స్థాయికి చేరుకుంటు న్నారు. దీంతో రాజకీయ పార్టీలు కూడా తమ ఎన్నికల వ్యూహాలు, మేనిఫెస్టోలు, ప్రచార శైలిని యువత ఆకాంక్షలకు అనుగుణంగా మార్చుకుంటున్నాయి. ఉద్యోగాల కల్పన, నాణ్యమైన విద్య, స్టార్టప్లకు ప్రోత్సాహం, నైపుణ్యాభివృద్ధి, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆవిష్కరణలు వంటి అంశాలు ఇప్పుడు ఎన్నికల ప్రధాన అజెండా లుగా మారుతున్నాయి. సోషల్ మీడియా ప్రభావం పెరగడంతో యువ ఓటర్ల అభిప్రాయాలు, స్పందనలు ఎన్నికల ప్రచారాన్నే ప్రభావితం చేస్తున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన కొవ్వొత్తుల ర్యాలీలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల్లో పోటీ చేసే వయస్సును 21 ఏళ్లకు కుదించాలని డిమాండ్ చేయడం, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధర్నా చౌక్ వద్ద జెన్ జీ నిరసన కార్యక్రమంలో పాల్గొనడం, యువతరానికి సమాధానం ఇవ్వాల్సిందేనని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ వ్యాఖ్యానించడం ప్రస్తుతం యువత ఆలోచనలకు ఇవ్వాల్సిన ప్రాధాన్యతకు అద్దం పడుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో 21 ఏళ్లకే అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పించే ప్రతిపాదన రాజకీయంగా మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. యువతను కేవలం ఓటర్లుగానే కాకుండా ప్రజాప్రతినిధులుగా కూడా ముందుకు తీసుకురావాలనే వాదన బలపడుతోంది. యువ ఓటర్లకు దగ్గరయ్యేందుకు రాజకీయ పార్టీలు కూడా యువ నాయకత్వాన్ని ప్రోత్సహించే దిశగా అడుగులు వేయాల్సిన పరిస్థితి వచ్చింది. ఆయా పార్టీలు విద్యార్థి సంఘాలు, యువజన విభాగాల నుంచి చురుకుగా పనిచేస్తున్న నాయకులను నేరుగా ఎన్నికల బరిలోకి దించేలా పావులు కదుపుతున్నాయి. దీంతో పార్టీల్లో నాయకత్వ మార్పు వేగవంతం కావడంతో పాటు, టికెట్ల కేటాయింపులో కూడా యువత వాటా పెరిగే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. యువ ఓటర్ల మద్దతు విజయాన్ని నిర్ణయించే స్థాయికి చేరుతున్న వేళ, యువ నాయకత్వాన్ని ప్రోత్సహించకుండా ఏ పార్టీ కూడా ముందుకు సాగలేని పరిస్థితి ఏర్పడుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అందుకే యువత సమస్యల పరిష్కారం, వారి ఆకాంక్షలకు అనుగుణంగా హామీలు ఇవ్వడం, యువ నాయకత్వాన్ని ప్రోత్సహించడం వంటి అంశాలపై పార్టీలు ప్రత్యేక దృష్టి సారిస్తున్నాయి. ఈ నేపథ్యంలో భారత రాజకీయాల్లో యువశక్తి కేవలం ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే ఓటు బ్యాంక్‌గా కాకుండా, విధానాలను నిర్ణయించే నాయకత్వ శక్తిగా కూడా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి.

### యువ నాయకత్వానికే పెద్దపీట..

దేశ రాజకీయాల్లో అనేక మంది ప్రముఖ నాయకులు విద్యార్థి ఉద్యమాల నుంచే తమ రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. ఇప్పటి వరకు విద్యార్థి ఉద్యమాలు, యువజన సంఘాలు, పార్టీ యువ విభాగాల్లో చురుకుగా పనిచేసే నాయకులు చట్టసభల్లోకి రావాలంటే 25 ఏళ్లు పూర్తయ్యే వరకు వేచి చూడాల్సి వచ్చేది. వయోపరిమితి తగ్గితే యువ నాయకులు నాలుగేళ్ల ముందుగానే ప్రజల తీర్పు కోరే అవకాశం పొందుతారు. ప్రస్తుతం ఎక్కువ పార్టీల్లో సీనియర్ నాయకత్వమే నిర్ణయాత్మక పాత్ర పోషిస్తుండగా, 21 ఏళ్లకే చట్టసభలకు ఎంపికైతే.. యువ నాయకులకు పార్టీ నిర్ణయాత్మక వ్యవస్థలోనూ వారి పాత్ర విస్తరించే అవకాశముంది. దేశ జనాభాలో అత్యధిక శాతం యువతే ఉన్న నేపథ్యంలో, అదే వర్గానికి చెందిన నాయకులు చట్టసభల్లో ప్రాతినిధ్యం వహించడం ప్రజాస్వామ్యానికి మంచి పరిణామమని అభిప్రాయం వ్యక్తమవుతోంది. దీంతోపాటు విద్యార్థి ఉద్యమాలు రాజకీయ నాయకత్వాన్ని తీర్చిదిద్దే వేదికలుగా మరింత బలోపేతం కావచ్చని అంచనా వేస్తున్నారు. దీంతో యువత రాజకీయాల్లో భాగస్వామ్యం పెరగడమే కాకుండా, కొత్త తరం నాయకత్వం వేగంగా ఎదిగే అవకాశాలు కూడా మెరుగుపడతాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

### టికెట్లలోనూ పెరగనున్న ప్రాధాన్యం..

ఆయా రంగాల్లో తమ సమస్యల పరిష్కారం కోసం యువత పోరుబాట పడుతున్నాయి. ఈ క్రమంలో జెన్ జీ రాజకీయాల్లోకి వచ్చే ఆలోచనకు పోటీ చేసే వయస్సు 21 ఏళ్లకు తగ్గింపు ప్రతిపాదన మరింత ఊపునిస్తుంది. ఇది అమలైతే రాజకీయ పార్టీల టికెట్ పంపిణీలో కూడా గణనీయమైన మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉంది. ఇప్పటివరకు యువతను ప్రధానంగా ప్రచారం, సోషల్ మీడియా, పార్టీ యువజన విభాగాలకే పరిమితం చేసిన పార్టీలు, ఇకపై వారిని నేరుగా ఎన్నికల బరిలోకి దించే పరిస్థితి రావచ్చు. ముఖ్యంగా పట్టణాలు, యూనివర్సిటీలు, ఐటీ ఉద్యోగులు, మొదటిసారి ఓటు వేసే యువత అధికంగా ఉన్న నియోజకవర్గాల్లో యువ అభ్యర్థులకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. అదే సమయంలో యువ ఓటర్లను ఆకర్షించేందుకు పార్టీలు కొత్త తరం నాయకత్వాన్ని ముందుకు తీసుకురావాల్సిన అవసరం కూడా పెరగవచ్చు. సుదీర్ఘకాలంగా పార్టీ కోసం పనిచేసిన యువ నాయకులు, విద్యార్థి ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నవారు, సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజల్లో గుర్తింపు తెచ్చుకున్న వారికి టికెట్లు దక్కే అవకాశాలు మెరుగుపడతాయి. కొత్త తరం ఓటర్లను ఆకర్షించాలంటే కొత్త తరం నాయకత్వానికే రాజకీయ పార్టీలు పెద్దపీట వేయాల్సిన పరిస్థితి ఉంటుంది. ఈ క్రమంలో 21 ఏళ్లకే అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పించే ప్రతిపాదన కేవలం వయోపరిమితి తగ్గింపుగా మాత్రమే కాకుండా, భారత రాజకీయాల్లో తరం మార్పుకు దారితీసే కీలక సంస్కరణగా మారడంతోపాటు దేశ భవిష్యత్ రూపకల్పనలో యువత పాత్ర మరింత పెంచేందుకు దోహదపడుతుంది.

# నేడు కీలక బిల్లు లోక్‌సభ ముందుకు..

(మొదటి పేజీ తరువాయి)

సోమవారం లోక్‌సభలో ప్రవేశపెట్టనుంది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేం ద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేసిన కొన్ని గంటల్లోనే ఈ పరిణామా లు చోటు చేసుకున్నాయి. ఈ బిల్లును కేంద్ర మంత్రి జితేంద్రసింగ్ లోక్‌సభ ముందుకు తీసుకురానున్నారు. బిల్లు ముసాయిదాను ఎంపీలకు కూడా పంపి ణీ చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. 2024 నాటి చట్టాన్ని మరింత బలోపేతం చేస్తూ నూతన ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం సిద్ధం చేసింది. దేశవ్యాప్తంగా ఇటీవల వెలుగుచూసిన వివిధ పోటీ పరీక్షల పేపర్ లీకేజీ ఉదంతాల నేపథ్యంలో కాక్రోచ్ జనతా పార్టీ సారథ్యంలో లక్షలాది మంది విద్యార్థులు ఢిల్లీతో పాటు దేశవ్యాప్తంగా నిరసనలకు దిగారు. వారి డిమాండ్లకు అనుగుణంగా ఈ సవరణలు అవసరమని భావించిన కేంద్రం.. చర్యలను వేగవంతం చేసింది.

### నూతన ప్రతిపాదనలు ఇవీ..

సవరణ బిల్లు ప్రకారం.. పరీక్షల్లో అక్రమాలకు లేదా మాల్ ప్రాక్టీస్‌లకు పాల్ప డే వ్యక్తులకు విధించే జైలు శిక్షను అయి దు నుంచి పదేళ్లకు పెంచాలని కేంద్రం ప్రతిపాదించింది. ప్రస్తుతం ఉన్న చట్టం ప్రకారం ఈ శిక్ష మూడేళ్ల నుంచి అయిదేళ్లు మాత్రమే. దీంతో పాటు వ్యక్తిగతంగా విధించే గరిష్ఠ జరిమానా పరిమితిని కూడా రూ.10 లక్షల నుంచి ఏకంగా రూ. 50 లక్షల వరకు పెంచనున్నారు. పరీక్షలను నిర్వహించే సర్వీస్ ప్రొవైడర్ల నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా కూడా కఠిన చర్యలకు కేంద్రం ప్రతిపాదనలు రూపొందించింది. పరీక్షలను సక్రమంగా నిర్వహించడంలో విఫలమైతే విధించే గరిష్ఠ జరిమానాను రూ. కోటి నుంచి రూ.5 కోట్లకు పెంచింది. పరీక్షల నిర్వహణ నుండి సంబంధిత ప్రైవేటు ఏజెన్సీలు లేదా అనుబంధ సంస్థలను నిషేధించే బ్లాక్‌లిస్ట్ కాలాన్ని 4 నుంచి 8 సంవత్సరాలకు రెట్టింపు చేసింది. సంస్థలకు చెందిన డైరెక్టర్ల స్థాయి వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా తప్పులకు పాల్పడితే వారికి కనీస జైలు శిక్షను మూడేళ్ల నుంచి ఐదేళ్లకు పెంచారు. వీరికి విధించే వ్యక్తిగత జరిమానాను కూడా రూ. కోటి నుండి రూ.5 కోట్ల వరకు పెంచుతున్నారు. ముఖ్యంగా వ్యవస్థీకత నేరాలకు (ఆర్గనైజ్డ్ క్రైమ్స్) పాల్పడే ముఠాలకు కనీస శిక్షను ఏడేళ్లకు పెంచడం, జరిమానాను రూ. 10 కోట్లుగా ప్రతిపాదించారు.

### అత్యంత వేగవంతమైన న్యాయ విచారణ..

ఈ బిల్లు ద్వారా అత్యంత వేగవంతమైన న్యాయ విచారణకు ప్రత్యేక వ్యవస్థను ప్రతిపాదించారు. కేసు దర్యాప్తు ప్రక్రియను కేవలం రెండు నెలల్లోనే పూర్తి చేయాలని స్పష్టం చేశారు. హైప్రాధాన్యత లేదా అంతర్రాష్ట్ర పరీక్షల మోసాలను విచారించడానికి కేంద్రం ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయనుంది. అలాగే ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసి, రోజువారీ విచారణ ద్వారా ఛార్జ్‌షీట్ దాఖలైన వదు నెలల్లోపు ట్రయిల్ పూర్తి చేసేలా కఠిన కాలపరిమితిని విధించారు. లోక్‌సభలో సోమవారం నూతన బిల్లు ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

### ఉన్నతస్థాయి టాస్క్‌ఫోర్స్..

పరీక్షల్లో అక్రమాలపై త్వరలో కఠిన చట్టం తెస్తామని, ప్రశ్నాపత్రాల లీకేజీల ప్రక్షాళనకు ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నందన్ నిలేకని నేతృత్వంలో ఉన్నత స్థాయి టాస్క్‌ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేస్తానమి ప్రధాని మోదీ ప్రకటించారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకున్న వారిని జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. దేశంలో పరీక్షల వ్యవస్థపై ఆదివారం ఓ వీడియో సందేశం ద్వారా ఎక్స్ వేదికగా ప్రధాని మోదీ కీలక ప్రకటన చేశారు. పరీక్షల వ్యవస్థలో పారదర్శకత కోసం ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నందన్ నిలేకని నేతృత్వంలో ఉన్నత స్థాయి టాస్క్‌ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇందులో సభ్యులుగా డాక్టర్ ఎస్ సోమనాథ్ (మాజీ ఇస్రో చైర్మన్), తపన్ డేకా (ఇంటెలిజెన్స్ బ్యూరో మాజీడైరెక్టర్), ప్రొఫెసర్ వి కామకోటి (ఐఐటీ మద్రాస్ డైరెక్టర్), అనితా కర్వాల్ (కేంద్ర విద్యాశాఖ మాజీ కార్యదర్శి), అమృత్ లాల్ మీనా (లాజిస్టిక్స్, పరిపాలనా నిపుణుడు) ఉంటారని వెల్లడించారు. ఇందుకు సంబంధించిన బిల్లును సోమవారం పార్లమెంట్‌లో ప్రవేశపెడుతామని వెల్లడించారు. నిలేకని నేతృత్వంలోని కమిటీ త్వరలోనే తన నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తుందని, ఈ నివేదిక ఆధారంగా రాబోయే పరీక్షల నిర్వహణలో ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందని వెల్లడించారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడేందుకు కేంద్రం చర్యలు తీసుకుంటున్నదని, వారి భవిష్యత్తుతో ఆడుకుంటే జైలుకు వెళ్లడం ఖాయమని హెచ్చరించారు. పేపర్ లేక్ చేసిన వారు ప్రస్తుతం జైలులో ఉన్నారని చెప్పారు.

# జై జవాన్.. జై కిసాన్.. జై 'యువ'

(మొదటి పేజీ తరువాయి)



లోక్‌సభ స్థానాల పెంపు, డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్లతో పాటు అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేసే వయసును తగ్గించే అంశంపై కూడా చర్చ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ నాలుగు అంశాలపై ఒకేసారి చర్చ జరగాలని, ప్రజాస్వామ్యంపై కేంద్ర ప్రభుత్వానికి నమ్మకం ఉంటే ఈ అంశంపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) ఏర్పాటు చేసి ప్రతిపక్ష పార్టీలు, భాగస్వామ్య వర్గాల అభిప్రాయాలు తీసుకుని దేశ భవిష్యత్తుకు ఉపయోగపడే మంచి చట్టాన్ని రూపొందించాలని కోరారు. ఆదివారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో సీఎం జాతీయ మీడియాతో మాట్లాడారు.

### విని, ఆలోచించి, చట్టం చేయాలి

'ప్రదానమంత్రికి తెలంగాణ ప్రభుత్వం తరఫున నా డిమాండ్ ఒక్కటే. సీట్ల పెంపు, డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్‌తో పాటు ఎన్నికల వయసు తగ్గింపు అంశాన్ని కూడా చర్చించండి. దేశంలో లోక్‌సభ, రాజ్యసభ, అసెంబ్లీ.. ఇలా ఎక్కడ ఎన్నికల వ్యవస్థ ఉన్నా అక్కడ చర్చ జరగాలి. ప్రజల స్వరమే దీనిపై తుది నిర్ణయానికి ఆధారం కావాలి. ప్రధాని మోదీ ఎప్పుడూ మాట్లాడడమే కాదు వినడమూ అలవర్చుకోవాలి. మీ పార్టీ, మీ వ్యవస్థలో మీరు చెప్పేది అందరూ వింటారు. ఎందుకంటే మీరు ఎప్పుడూ 'మన్ కీ బాత్' పేరుతో ఆకాశవాణిలో మాట్లాడుతూనే ఉంటారు. మీకు మాట్లాడడం మాత్రమే అలవాటు. వినే అలవాటు లేదు. కానీ ఇప్పుడు వినడం కూడా నేర్చుకోవాలి. ఎందుకంటే దేశం మారుతోంది. దేశ ప్రజలు మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిలబడడం ప్రారంభించారు. మీరు కొత్తగా ఆలోచించాల్సిన సమయం వచ్చింది. విని, ఆలోచించి, చట్టం చేయాలి. యువశక్తిని రాజకీయ వ్యవస్థలోకి తీసుకొస్తే దేశ భవిష్యత్తు మారిపోతుంది.

### 21, 25 సంవత్సరాలకు తగ్గించాలి

ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన దేశంగా భారత్ ఎదుగుతుంది. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడానికి కనీస వయస్సు ఇంకా 25 సంవత్సరాలుగానే ఎందుకు ఉండాలి? అందుకే ఆగస్టు నెలను చరిత్రాత్మక నెలగా మార్చాలని నిర్ణయించాం. తెలంగాణ అసెంబ్లీ, శాసన మండలి సంయుక్త సమావేశాన్ని నిర్వహించి, ప్రతిపక్షాల అభిప్రాయాలు తీసుకుని, అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే కనీస వయస్సును 21 సంవత్సరాలకు, రాజ్యసభ, శాసనమండలి ఎన్నికల్లో పోటీ చేసే వయస్సును 25 సంవత్సరాలకు తగ్గించాలని తీర్మానం చేసి ఆమోదించాలని నిర్ణయించాం..' అని ముఖ్యమంత్రి తెలిపారు.

### మోదీకి ఇది రెండో పరాజయం

'దేశంలోనే అత్యంత శక్తివంతుడు తానేనని భావించే మోదీకి ఇది రెండో పరాజయం. రైతులకు వ్యతిరేకంగా నల్లచట్టాలు తెచ్చినప్పుడే రాహుల్‌గాంధీ హెచ్చరించారు. ఈ చట్టాలను దేశ ప్రజలు అంగీకరించరని, విరమించుకోవాలని సూచించారు. కానీ మోదీ తనను ఏమీ చేయలేరని భావించారు. రైతులకు క్షమాపణలు చెప్పాల్సి వస్తుందని నాడు రాహుల్‌గాంధీ చెప్పినా వినలేదు. చివరకు దేశ వ్యాప్తంగా రైతులు ఉద్యమబాట పట్టారు. ప్రాణాలు పోయినా వెనక్కు తగ్గకుండా ఉద్యమించి మోదీని వెనక్కు తగ్గించారు. ఆ మూడు నల్లచట్టాలను విరమించుకునేలా చేసి రైతులకు క్షమాపణలు చెప్పించారు. దాన్ని ఒక పాఠంగా తీసుకుని మోదీ మారతారని, ప్రతిపక్షానికి గౌరవం ఇస్తారని భావించాం. కానీ మారలేదు. పాత ధోరణినే కొనసాగించారు.

### ప్రధాని మోదీ క్షమాపణలు చెప్పాలి

విద్యా రంగంలోనూ అదే పరిస్థితి కనిపించింది. యూజీసీ--నెట్ సహా అనేక పోటీ పరీక్షల నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం విఫలమైంది. పరీక్షలు రాసిన విద్యార్థులు విఫలం కాలేదు.. పరీక్షలను సక్రమంగా నిర్వహించాల్సిన కేంద్ర ప్రభుత్వమే విఫలమైంది. ఈడీ, ఆదాయపు పన్ను శాఖ, సీబీఐ, నార్కోటిక్స్ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలను ఉపయోగించి బెదిరించి విద్యార్థులను, వారి పక్షాన మాట్లాడిన వారిని నియంత్రించాలని ప్రయత్నించారు. దేశమంతా వీధుల నుంచి పార్లమెంట్ వరకు తమ శక్తిని యువత చాటింది. 56 అంగుళాల ఛాతీ అంటూ గొప్పలు చెప్పుకున్న అహంకారాన్ని ఓడించింది. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా మాత్రమే కాదు.. నీట్ ఘటనల్లో తమ పిల్లలను కోల్పోయిన కుటుంబాలకు కేంద్రం ఆర్థికసాయం అందించాలి. విద్యార్థులపై పెట్టిన అన్ని క్రిమినల్ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలి. ప్రధాని మోదీ క్షమాపణలు చెప్పాలి. రాహుల్‌గాంధీ కోరినట్టు అది జరగకపోతే యువశక్తి మరో ఉద్యమం చేపడుతుంది..' అని రేవంత్‌రెడ్డి హెచ్చరించారు.

### ఈ విజయం ముమ్మాటికీ విద్యార్థులదే..

'మొదట దేశం, తర్వాత ప్రజలు, చివరగా పార్టీ. దేశ ప్రజల ప్రయోజనాల కోసం అవసరమైనప్పుడు కాంగ్రెస్ ముందు నిలబడుతుంది. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది, నిజాం పాలన నుంచి తెలంగాణను విముక్తి చేసింది, స్వతంత్ర తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసింది కాంగ్రెస్ పార్టీనే. ఇప్పుడు యువత చేసిన ఉద్యమాన్ని కూడా రాజకీయ లబ్ధి కోసం ఉపయోగించుకోవాలని కాంగ్రెస్ భావించడం లేదు. ఈ విజయం ముమ్మాటికీ విద్యార్థులు, యువతదే. వారికి అండగా నిలబడడం కాంగ్రెస్ పార్టీ బాధ్యతగా తీసుకుంది. పేదలను మరింత పేదలుగా మార్చడం బీజేపీకి ఎప్పుడూ అలవాటు. అందుకే చిన్న రాష్ట్రాలన్నింటికీ నష్టం జరిగేలా డీలిమిటేషన్ ప్రక్రియ చేపడుతోంది. దీనికి శాస్త్రీయ పరిష్కారాన్ని కనుగొనాలి..' అని సీఎం అన్నారు.



## 10 వేల ఆర్థిక సాయం అందించిన తోట సత్యం

**రామడుగు, జూలై 26 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

రామడుగు మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన ఈసరీ లక్ష్మీరాజ్యం అనారోగ్య కారణాలతో శనివారం మృతి చెందారు. ఈ విషయం అమెరికాలో ఉన్న తోట సత్యం దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి మృతురాలి కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ ఆర్థిక సహాయాన్ని నాగి శేఖర్, సముద్రాల శ్రీనివాస్ లు లక్ష్మీరాజ్యం కుటుంబ సభ్యులకు అందజేశారు. గతంలో కూడా లక్ష్మీరాజ్యం తల్లి మృతి చెందిన సమయంలో తోట సత్యం రూ.10 వేల ఆర్థిక సహాయం అందించి ఆ కుటుంబానికి అండగా నిలిచిన విషయం తెలిసిందే. ఆపదలో ఉన్న కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ ఆర్థిక సహాయం అందిస్తున్న తోట సత్యంకు మృతురాలి కుటుంబ సభ్యులు, బంధువులు కృతజ్ఞతలు తెలిపారు.



## అన్నోజిగూడ దివ్యాంగుల కాలనీలో ఘనంగా తొలి ఏకాదశి పండుగ

**(మొక్క ఉపేందర్ ప్రజాతీర్పు ప్రతినిధి హైదరాబాద్) జూలై, 25:**

మేడ్చల్ జిల్లా జిహెచ్ఎంసి ఉప్పల్ జోన్ ఘట్కేసర్ సర్కిల్ పోచారం ఎన్నో డివిజన్లో వికలాంగుల కాలనీలో తొలి ఏకాదశి పండుగను శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ, పోచమ్మ, మైసమ్మ అమ్మవార్ల గుడుల ముందున్న ఆవరణలో ఎంతో భక్తి శ్రద్ధలతో సిహెచ్ కృష్ణయ్య భజన బృందంతో ఘనంగా నిర్వహించడం జరిగింది.

??మహావిష్ణువుకి భజనలు చేస్తూ జాగారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ భక్త కలాబృందం నాయకుడు సిహెచ్ కృష్ణయ్య మాట్లాడుతూ.. శ్రీమహావిష్ణువు యోగనిద్రలోకి వెళ్లే శయన ఏకాదశి, చాతుర్మాస్య వ్రతాలకు ఆరంభం, దక్షిణాయన పుణ్యకాల ప్రారంభమై ఆషాఢ శుద్ధ ఏకాదశి నాడు శ్రీమహావిష్ణువు క్షీరాబ్ధిపై శేషపాన్పుపై యోగనిద్రలోకి వెళ్తాడని, అందుకే దీనిని 'దేవశయన ఏకాదశి'గా ప్రసిద్ధి. ఈ పవిత్రమైన రోజు నుంచే చాతుర్మాస్య వ్రతాలు ప్రారంభమవుతాయని ఆయన తెలిపారు. జి. యాదగిరి మాట్లాడుతూ.. సాధువులు, మునులు నాలుగు నెలల పాటు ఒకే చోట నివసించి ఉపవాస దీక్ష రోజంతా ఉపవాసం ఉండి, రాత్రి జాగారం చేసి, విష్ణు సహస్రనామ పారాయణం చేస్తే సకల పాపాలు తొలగిపోతాయని, మోక్షం లభిస్తుందని నమ్ముతారన్నారు. కళాబృందం నాయకుడు దుర్గం రాములు మాట్లాడుతూ.. తొలి పండుగ, తెలుగు సంవత్సరంలో వచ్చే అన్ని పండుగలకు తొలి ఏకాదశి మొదటిదిగా భావిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ నాయకులు నూనె ముంతల రాములు గౌడ్, కళాబృందం అధ్యక్షులు చేపూరి కృష్ణయ్య, ఉద్యమకారుల జేఏసీ నాయకులు మొక్క ఉపేందర్ గౌడ్, జి యాదగిరి, పూజిత, మైస మైసయ్య, భాగం శ్రీనివాసరావు చౌదరి,మైస మైసమ్మ ,లొట్టి ఈశ్వర్,దుర్గం ధనలక్ష్మి, బి రాజు గౌడ్, సిహెచ్ వినోద్, కాకర్ల ఐలమ్మ తదితర భక్త బృందం పాల్గొని భక్తిశ్రద్ధలతో ఆ శ్రీమహావిష్ణువుని కీర్తిస్తూ భజనలు చేశారు.



## డప్పు చప్పుళ్లు.. పోతు రాజుల విన్యాసాలు.. ఘనంగా శాలివాహన సంఘం బోనాలు

**కోరుట్ల జూలై 26 (ప్రజాతీర్పు)**

శాలివాహన యువజన సంఘం, కోరుట్ల ఆధ్వర్యంలో బోనాల పండుగను ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు అధిక సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు సంప్రదాయబద్ధంగా కుమ్మరి కుండలతో బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. డప్పు వాయిద్యాలు, పోతరాజుల విన్యాసాలతో బోనాల వేడుకలు భక్తిశ్రద్ధలతో ఉత్సాహభరితంగా సాగాయి. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు చిలువేరి మనోజ్ కుమార్, ఉపాధ్యక్షుడు దుంపేట అంజయ్య, కార్యదర్శి మారుపాక శ్రీనివాస్, క్యాషియర్ మామిడిపెల్లి రాజేష్, సభ్యులు మామిడిపెల్లి రమేష్, రాజారపు లక్ష్మీరాజం, కేలేటి శంకర్, మామిడిపెల్లి లింగన్న, మామిడిపెల్లి జలేందర్, మారుపాక ఆనంద్, మారుపాక గంగరాజం, చిలువేరి రాజేశం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఉండాలని భక్తులు ప్రార్థించారు.



## బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**(వినోద్, ప్రజా తీర్పు, మల్కాజ్‌గిరి,మేడ్చల్ జిల్లా) జూలై 26:**

మల్కాజ్‌గిరి నియోజకవర్గం, వినాయక్‌నగర్‌కు చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త చేకొండ లావణ్య కుటుంబాన్ని మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. ఇటీవల లావణ్య భర్త చేకొండ నరేష్ మృతిచెందడంతో, వారి నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ?అనంతరం వారిని ఓదారుస్తూ–ఈ క్లిష్ట సమయంలో పార్టీతో పాటు తాను వ్యక్తిగతంగా అండగా ఉంటానని భరోసానిచ్చారు. మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ?ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# యువత గర్జించింది... కేంద్రం దిగివచ్చింది!

- నీట్ లీక్‌తో రగిలిన దేశం...
- వాంగ్‌చుక్ దీక్షతో పెరిగిన నైతిక ఒత్తిడి
- సీజేపీ మద్దతుతో ఉవ్వెత్తున ఎగిసిన విద్యార్థి లోకం...
- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో జవాబుదారీతనంపై కొత్త చర్చ







ప్రజాస్వామ్యంలో అధికారాన్ని నిలబెట్టేది మెజారిటీ కావచ్చు. కానీ అధికారాన్ని మేల్కొల్పేది ప్రజల గళమే. ముఖ్యంగా యువత ప్రశ్నించినప్పుడు పాలకులు సమాధానం చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. నీట్ ప్రశ్నాపత్రం లీక్ వ్యవ హారంతో దేశవ్యాప్తంగా విద్యార్థుల్లో రగిలిన ఆవేదన, తల్లిదండ్రుల ఆందోళన, పారదర్శకత కోసం సాగిన పోరాటం, ప్రతిపక్ష పార్టీల మద్దతు, సామాజిక ఉద్యమాల ఒత్తిడి, లడఖ్‌లో సోనమ్ వాంగ్‌చుక్ చేపట్టిన నిరాహార దీక్ష---ఈ పరిణామాలన్నీ కలిసి కేంద్రంపై నైతిక ఒత్తిడిని పెంచాయి. ఈ నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా జవాబుదారీతనం అంశంపై దేశవ్యాప్తంగా కొత్త చర్చకు దారితీసింది. నీట్ లీక్ కేవలం ఒక పరీక్షకు సంబంధించిన వివాదం కాదు. అది లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు, తల్లిదండ్రుల ఆశలు, దేశ విద్యా వ్యవస్థపై ఉన్న నమ్మకానికి సంబంధించిన అంశంగా మారింది. ఎన్నో సంవత్సరాలు కష్టపడి చదివిన విద్యార్థులు అక్రమాల వల్ల తమకు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.6 దేశవ్యాప్తంగా విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆందోళనలకు దిగారు. పరీక్షా వ్యవస్థలో పారదర్శకత, బాధ్యులపై కఠిన చర్యలు, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా సంస్కరణలు తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ ఉద్యమాలకు వివిధ వర్గాల నుంచి మద్దతు లభించింది. సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే జంతర్‌మంతర్ వేదికగా విద్యార్థుల నిరసనలకు సంఘీభావం తెలిపారు. నీట్ లీక్ బాధితులకు న్యాయం జరగాలని, యువత ప్రశ్నలను ప్రభుత్వం గౌరవించాలని ఆయన డిమాండ్ చేశారు. "బొద్దింకల సత్తా తెలిసింది" అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు కూడా సామాజిక మాధ్యమాల్లో చర్చకు దారితీశాయి. విద్యార్థుల సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన పాత్ర కూడా ఉద్యమానికి ఒక ప్రత్యేక కోణంగా మారింది. మరోవైపు లడఖ్‌కు చెందిన సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ చేపట్టిన నిరాహార దీక్ష ప్రజాస్వామ్య ఉద్యమాల ప్రాధాన్యతను మరోసారి చాటింది. శాంతియుత పోరాటాల ద్వారా ప్రభుత్వాలను చర్చల బల్లపైకి తీసుకురావచ్చని ఆయన నిరూపించారు. లడఖ్ ప్రజల హక్కులు, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై కేంద్రంతో చర్చలు జరగడం, కొన్ని అంశాలపై హామీలు ఇవ్వడం ప్రజాస్వామ్య సంభాషణకు ఉన్న విలువను స్పష్టం చేసింది. అయితే ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను ఒక్క ఉద్యమం ఫలితంగా చూడడం సరైంది కాదు. విద్యార్థుల పట్టుదల, తల్లిదండ్రుల ఆవేదన, ప్రతిపక్షాల రాజకీయ ఒత్తిడి, సీజేపీ వంటి వేదికల నుంచి వచ్చిన మద్దతు, వాంగ్‌చుక్ వంటి సామాజిక ఉద్యమాల నైతిక ప్రభావం---ఇవన్నీ కలిసి ప్రజాభిప్రాయాన్ని బలపరిచాయి. ఈ పరిణామాలు ప్రభుత్వాలు ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిందేననే సందేశాన్ని ఇచ్చాయి. అయితే రాజీనామా ఒక ముగింపు కాదు, మార్పుకు తొలి అడుగు మాత్రమే. ప్రజలు కోరుతున్నది కేవలం పదవి మార్పు కాదు; వ్యవస్థలో మార్పు. పరీక్షల నిర్వహణలో సంపూర్ణ పారదర్శకత, ప్రశ్నాపత్రాల భద్రత, లీకేజీలకు అడ్డుకట్ట, బాధ్యులపై వేగవంతమైన చర్యలు, యువతలో తిరిగి విశ్వాసం కల్పించే చర్యలు అవసరం. చరిత్రలో ప్రజల గళం అధికారాలను ఆలోచింపజేస్తుంది. యువత మౌనంగా ఉంటే సమస్యలు కొనసాగుతాయి. యువత ప్రశ్నిస్తే ప్రజాస్వామ్యం స్పందిస్తుంది. యువత గర్జించింది... కేంద్రం దిగివచ్చింది. ఇప్పుడు మిగిలింది ఒక్కటే---ఇచ్చిన హామీలను కార్యరూపంలో చూపించడం. ఎందుకంటే ప్రజాస్వామ్యంలో ప్రజల గళమే అంతిమ తీర్పు; జవాబుదారీతనమే ఆ తీర్పుకు నిజమైన గౌరవం.



## నీట్‌లో సత్తాచాటిన కోరుట్ల విద్యార్థిని దేగామ శ్రీనుత

### 577 మార్కులతో ఆల్ ఇండియా 19,537వ ర్యాంక్.. ఈడబ్ల్యూఎస్ కోటాలో 2,251వ ర్యాంక్

**కోరుట్ల జూలై 26 (ప్రజాతీర్పు)**



కోరుట్ల పట్టణానికి చెందిన దేగామ శ్రీనుత ఇటీవల విడుదలైన నీట్ పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచింది. శ్రీ శివమార్కండేయ కోటినవదుర్గ దేవాలయ ప్రధాన అర్చకులు దేగామ ప్రదీప్ శర్మ, లక్ష్మీ శరణ్య దంపతుల కుమార్తె అయిన శ్రీనుత నీట్‌లో 577 మార్కులు సాధించి ఆల్ ఇండియా స్థాయిలో 19,537వ ర్యాంక్ సాధించింది. ఈడబ్ల్యూఎస్ కోటాలో 2,251వ ర్యాంక్ సాధించి ప్రతిభ చాటింది. శ్రీనుత పదో తరగతి వరకు కోరుట్లలోని అక్షర హైస్కూల్‌లో విద్యాభ్యాసం చేసి, ఇంటర్మీడియట్‌ను హైదరాబాద్‌లోని నారాయణ కాలేజీలో పూర్తి చేసింది. నీట్‌లో ఉత్తమ ర్యాంక్ సాధించిన శ్రీనుతను కోరుట్ల పట్టణ పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం అధ్యక్షులు గుంటుక ప్రసాద్, శ్రీ శివమార్కండేయ కోటినవదుర్గ దేవాలయ చైర్మన్ జిల్లా ధనుంజయ శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి బండ్ల రవికుమార్, కోశాధికారి అందె రాజ్‌కుమార్, అర్చకులు ప్రదీప్ శర్మ, శ్రీధర్ శర్మ, ఆలయ కమిటీ డైరెక్టర్ ఆడెపు నరేష్ కుమార్, పద్మశాలి యువత అధ్యక్షులు జక్కుల ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షులు బండి సురేష్, ప్రధాన కార్యదర్శి చింతకింది ప్రేమ్ కుమార్, కార్యవర్గ సభ్యులు గాజెంగి మనీష్ తదితరులు పాల్గొన్నారు.



## పీఆర్సీని వెంటనే అమలు చేయకపోతే తీవ్ర ఉద్యమం

**కరీంనగర్ జులై 26 (ప్రజా తీర్పు)**

ఈరోజు డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా శాఖ సమావేశం ఈ రోజు ఉదయం జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి గారి అధ్యక్షతన జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. రాజిరెడ్డి గారు మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా మూడు సంవత్సరాలుగా పీఆర్సీ పెండింగ్‌లో ఉందని, అలాగే ఆరు డీఏలు కూడా పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. దీనివల్ల ఉద్యోగులకు తీవ్ర నష్టం జరుగుతోందని, వెంటనే పీఆర్సీ కమిటీ రిపోర్టును తెప్పించుకొని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేయాలని కోరారు. ఒకవేళ ఇంకా ఆలస్యం చేస్తే రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. అంతకుముందు జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి గారు మాట్లాడుతూ, ఆరోగ్య బీమా పథకం కోసం మే నెల నుంచి ప్రీమియం మినహాయింపులు ప్రారంభించారని, కానీ ఇప్పటివరకు ప్రభుత్వం ఎలాంటి విధివిధానాలు రూపొందించలేదని విమర్శించారు. వెంటనే ఉద్యోగులకు మెరుగైన ఉచిత వైద్య సేవలు అందించేలా విధివిధానాలు రూపొందించాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి చకినాల రామ్‌మోహన్ గారు మాట్లాడుతూ, ప్రాథమిక పాఠశాలలను నిర్వీర్యం చేస్తున్న జీవో 25ను సవరించాలని, తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా చూడాలని కోరారు. జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి తూముల తిరుపతి గారు మాట్లాడుతూ, టెట్ పరీక్ష కేవలం ఉపాధ్యాయ అర్హత పరీక్ష మాత్రమేనని, కాబట్టి అర్హత మార్కులను తగ్గించి ఎస్.సి., ఎస్.టి., బి.సి., ఓ.సి.లందరికీ ఒకే రీతిలో అర్హత మార్కులు నిర్ణయించాలని, అలాగే సంబంధిత సబ్జెక్టులోనే పరీక్ష నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి, ప్రధాన కార్యదర్శి చకినాల రామ్‌మోహన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. రాజిరెడ్డి, జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి తూముల తిరుపతి, జిల్లా కమిటీ సభ్యులు టి. తిరుపతి, ఎ. శ్రీనివాస్, ఆర్. శంకరయ్య, బి. రమేష్, ఎం. సత్యనారాయణ రెడ్డి, బి. శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

# స్మరణతో పాటుగా ఆచరణలో కూడా ముందుండాలి

- పిఆర్ టియు అధ్యక్షులు బి. ఆనంద రావు, ప్రధాన కార్యదర్శి అమర్నాథ్ రెడ్డి

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూలై 26.**



కేంద్రంలో ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, డిక్కీ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం నిర్వహించే అంబేద్కర్ స్మరణ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పిఆర్ టియు అధ్యక్షులు బి. ఆనంద రావు, ప్రధాన కార్యదర్శి అమర్నాథ్ రెడ్డి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పిఆర్ టియు అధ్యక్షులు బి. ఆనంద రావు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కేవలం భారత రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాకుండా సంఘ సంస్కర్త, గొప్ప ఆర్థికవేత్త, స్వతంత్ర భారతదేశ తొలి న్యాయశాఖ మంత్రిగా దేశానికి అపూర్వ సేవలు అందించారని అన్నారు. చిన్ననాటి నుంచే కుల వివక్షను ఎదుర్కొన్నప్పటికీ, తన పట్టుదల, కృషితో ఉన్నత విద్యను అభ్యసించి కొలంబియా విశ్వవిద్యాలయం, లండన్‌లోని ప్రముఖ విద్యాసంస్థల్లో ఉన్నత విద్యను పూర్తిచేసి ప్రపంచ ప్రఖ్యాత ఆర్థికవేత్తగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ రూపకల్పనలో డాక్టర్ అంబేద్కర్ ఆలోచనలు, సంస్కరణలు కీలక పాత్ర పోషించాయని, ముఖ్యంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పాటుకు సంబంధించిన ఆర్థిక విధానాల రూపకల్పనలో ఆయన సిద్ధాంతాలు విశేష ప్రభావం చూపాయని తెలిపారు. ఆయన ఆలోచనల ఫలితాలు నేటికీ దేశ అభివృద్ధికి దోహదపడుతున్నాయని అన్నారు. భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ (డ్రాఫ్టింగ్ కమిటీ) చైర్మన్‌గా డాక్టర్ అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. అలాంటి మహనీయుడిని కేవలం జయంతి, వర్ధంతి రోజుల్లో మాత్రమే కాకుండా ప్రతి ఆదివారం స్మరించుకోవడం ద్వారా ప్రబుద్ధ భారత ఇంటర్నేషనల్ సంస్థ సమాజానికి గొప్ప సందేశాన్ని అందిస్తోందని కొనియాడారు. ఈ సందర్భంగా పిఆర్ టియు ప్రధాన కార్యదర్శి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ జీవితాంతం పోరాడారని తెలిపారు. భారత రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం కల్పించేందుకు ఆయన విశేష కృషి చేశారని కొనియాడారు. అంబేద్కర్ త్యాగాలు, రాజ్యాంగ రూపాకల్పనలో అంబేద్కర్ పాత్ర చారిత్రాత్మకమని పేర్కొన్నారు. సమాజంలో ఐక్యత, సోదరభావం పెంపొందాలని, బహుజనులు రాజ్యాంగం పట్ల అవగాహన పెంపొందించుకుంటూ సమిష్టిగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. యువత అంబేద్కర్ ఆలోచనలను అధ్యయనం చేసి సమాజాభివృద్ధికి ఉపయోగించుకోవాలని సూచించారు. డిక్కీ జిల్లా కో–ఆర్డినేటర్ నల్ల శ్యామ్ మాట్లాడుతూ సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం వంటి విలువలను దేశ ప్రజలకు అందించిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. అంబేద్కర్ భావజాలాన్ని ప్రజల్లో విస్తృతంగా చాటేందుకు ప్రతి ఆదివారం ఈ స్మరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు విద్య, చైతన్యం, సామాజిక ఐక్యత అవసరమని, యువత ఆయన బాటలో నడిచి సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తక్కళ్ళ దేవయ్య, ఆనంతుల కాంతారావు,భారతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు చిత్తారి ప్రభాకర్, దళిత క్రిస్టియన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ముద్దమళ్ళ ఆనంద్ ప్రవీణ్ కుమార్,బొల్లం ప్రభాకర్, రుద్ర మనోహర్, పిఆర్ టియు రాష్ట్ర కార్యదర్శి జూపాక సుదర్శన్, పట్టణ రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కంటె అంజయ్య, సిరికొండ మాజీ సర్పంచ్ దాసరి లచ్చయ్య, సంకె మహేష్, నర్ర రాజేందర్, సహాయ కార్య నిర్వాహక ఇంజనీర్ గొడిసెల అశోక్ రాజ్,ఏవిఎన్ రాజు స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్,స్టేట్ వైస్ ప్రెసిడెంట్ వేణుగోపాల్ రావు, స్టేట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఊటూరి మహేష్, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, జగిత్యాల మండల ప్రధాన కార్యదర్శి విజయ్, రాయికల్ మండల ప్రెసిడెంట్ అంతడుపుల గంగరాజం,రిటైర్డ్ ఉపాధ్యాయులు ఒడ్డేపల్లి శ్రీనివాస్,కడమండ సతీష్,రిటైర్డ్ ఉపాధ్యాయులు జువ్వాడి రాజేశ్వర్ రావు, దాసండ్ల కమలాకర్, తదితర అంబేద్కర్ వాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

- గులాబీ కండువా కప్పుకున్న బీజేపీ యువమోర్చా నాయకుడు జక్కుల కిరణ్ ముదిరాజ్, కృష్ణ ప్రసాద్ వారి బృందం
- నియోజకవర్గ అభివృద్ధికి ఆకర్షితులయ్యే చేరికలు: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**(వినోద్, మల్కాజ్‌గిరి, మేడ్చల్ జిల్లా ప్రజా తీర్పు ప్రతినిధి) జూలై 26**



మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి లభిస్తున్న ప్రజాదరణకు నిదర్శనంగా ఆదివారం వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, యువత భారీ సంఖ్యలో గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సమక్షంలో ఈ చేరికల కార్యక్రమాలు కోలాహలంగా సాగాయి. ?భారీ ర్యాలీతో తరలివచ్చిన యువత: బీజేపీ మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా యువమోర్చా ఎగ్జిక్యూటివ్ మెంబర్ జక్కుల కిరణ్ ముదిరాజ్, కృష్ణ ప్రసాద్ ల ఆధ్వర్యంలో యువత సైనిక్‌పురి చౌరస్తా నుండి కాకతీయ నగర్‌లోని నాగలక్ష్మి ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వారిని గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ?వివిధ డివిజన్లలో చేరికల నేరేడ్మెట్ డివిజన్ : రేణుక నగర్ కమ్యూనిటీ హాల్‌లో సుమన్ గౌడ్ నేతృత్వంలో పలువురు యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. ? వెంకటాపురం డివిజన్ : ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో టీఆర్ఎస్/బీఆర్ఎస్ నాయకులు శ్రీధర్ గౌడ్, సురేష్, కన్నా, సుదర్శన్ ల ఆధ్వర్యంలో ఇంద్రానగర్, కానాజిగూడ ప్రాంతాలకు చెందిన పలువురు యువకులు పార్టీలో చేరారు. ఇంద్రానగర్ నుంచి వినీత్, సన్నీ, చరణ్, లక్ష్మణ్, వంశీ, ఆదిత్య, సంజయ్ తదితరులు, కానాజిగూడ నుంచి క్రాంతి, అజయ్, నాగరాజు, శంకర్, సాయి, నరసింహ తదితరులు పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. యువత భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యం: ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై యువత పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరడం అభినందనీయమన్నారు. పార్టీ పట్ల యువత చూపిస్తున్న విశ్వాసం బాధ్యతను మరింత పెంచిందని, అందరినీ కలుపుకొని నియోజకవర్గాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, బీఆర్ఎస్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, జేపీసీ వెంకన్న, జీకే హనుమంతరావు, చంద్రమౌళి, సురేష్, శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ గౌడ్, శివ గౌడ్, పంజా శ్రీకాంత్ యాదవ్ తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పాత పెన్షన్ విధానం అమలు చేయాలి: ఆర్.యు.పి.పి.టి.ఎస్

**కోరుట్ల జూలై 26 (ప్రజాతీర్పు)**

ఉద్యోగ, ఉపాధ్యాయుల భవిష్యత్తుకు భరోసా కల్పించే పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని, ఉద్యోగుల పాలిట శాపంగా మారిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్)ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ నాయకత్వంలో నిర్వహిస్తున్న జనజాగరణ బైక్ ర్యాలీకి రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ రాష్ట్రం (ఆర్.యు.పి.పి.టి.ఎస్) జగిత్యాల జిల్లా శాఖ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా కోరుట్ల జూనియర్ కళాశాల మైదానం నుంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు నిర్వహించిన బైక్ ర్యాలీలో ఆర్.యు.పి.పి.టి.ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్‌తో పాటు ఉపాధ్యాయులు, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యదర్శి ప్రభుకు వినతిపత్రం అందజేశారు. కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అందుబాటులో లేకపోవడంతో చరవాణి ద్వారా స్పందిస్తూ, సీపీఎస్ ఉద్యోగుల న్యాయమైన పోరాటానికి తన పూర్తి మద్దతు ఉంటుందని, ఈ అంశాన్ని పార్టీ దృష్టికి తీసుకెళ్లి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన పాత పెన్షన్ విధానం అమలు తదితర హామీలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో ఆర్.యు.పి.పి.టి.ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనగందుల రాజేంద్ర ప్రసాద్, జిల్లా గౌరవ అధ్యక్షులు అలకట్టు సత్యనారాయణ, తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు నూనావత్ రాజు, కోగిల కృష్ణ, తిరుకోవేల శ్యాంసుందర్, అంబటి భూమేశ్వర్, వేల్పుల రఘు, శివరామకృష్ణ, సర్వ సతీష్, మ్యాన పవన్, సాయి కుమార్, సుమలత, భవాని, వందన, రాధ, సంధ్య, శ్వేత, రజిని, ఉదయ, రూప పాల్గొన్నారు.

## జాతీయ హాకీ పోటీలకు ఎంపికైన సంగ శ్రీరామ్

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి) జూలై 26 :**



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని రాజారాంపల్లి గ్రామానికి చెందిన సంగ శ్రీరామ్ జాతీయస్థాయి హాకీ (జూనియర్) పోటీలకు ఎంపికైనట్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లా హాకీ అసోసియేషన్ అధికారిక కార్యదర్శి ఎండి. హమీద్ తెలిపారు. ఈనెల 28 నుండి ఆగస్టు 06 వరకు చెన్నైలోని మేయర్ రాధాకృష్ణ హాకీ స్టేడియం లో జరుగనున్న పోటీల్లో శ్రీరామ్ పాల్గొననున్నాడు. ఇటీవల గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికైనట్టు హమీద్ పేర్కొన్నారు. శ్రీరామ్ ను రాష్ట్ర హాకీ అసోసియేషన్ బాధ్యులు సర్దార్ రవీందర్ సింగ్, సర్దార్ సురేందర్ సింగ్, కళ్యాణి, ఎండి. అన్వర్, ఖలీద్ తదితరులు అభినందించారు.







## జగిత్యాల వైద్యులకు ఎక్సలెన్స్ అవార్డ్స్...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూలై 26.**

హైదరాబాద్ లోని సోమాజిగూడ ది పార్క్ హోటల్ లో జరిగిన తెలంగాణ డాక్టర్స్ ఎక్సలెన్స్ అవార్డ్స్ లో జగిత్యాలకు చెందిన వైద్యులు స్త్రీ ల వైద్యనిపుణులు డా. మోర రోజా, జి.లత, పిల్లల వైద్య నిపుణులు డా. మోర సుమన్, దంత వైద్య నిపుణులు డా. ప్రవీణ్ చంద్ర డా. గూడూరి హేమంత్ లకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, శాసన సభ్యులు టి. హరీష్ రావు చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ, హరీష్ రావు లు మాట్లాడుతూ.....ప్రజలు మొక్కేది ఇద్దరికే, ఒకటి దేవుడికి, రెండోది వైద్యుడికి.. ప్రాణం పోసేది ఆ దేవుడైనా, అత్యవసర పరిస్థితుల్లో తిరిగి పునర్జన్మను ఇచ్చేది వైద్యుడే. కరోనా మహమ్మారి ప్రపంచాన్ని భయపెట్టిన సమయంలో దేవుళ్ల కనిపించలేదు కానీ, పీపీఈ కిట్లలో ఉన్న వైద్యులు మాత్రం దేవుళ్ల ప్రతినిధులుగా కనిపించి ప్రజల ప్రాణాలు కాపాడారు. వారి సేవలను ప్రపంచం ఎన్నటికీ మరిచిపోదు. ఎంతో మంది వైద్యులు ప్రైవేటులో వచ్చే మంచి జీతాలను వదులుకుని ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవలందిస్తున్నారు, అలాగే ప్రైవేటులో ఉన్నవారు కూడా నామమాత్రపు ఫీజులతో సేవలు చేస్తున్నారు. ఉద్యోగం వేరు, వృత్తి వేరు.. డాక్టర్ అనేది ఒక ప్రొఫెషన్, ఇందులో లాభనష్టాలు చూడకుండా సేవలు అందించాలని అన్నారు. ఈ అవార్డు ల పట్ల జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్, జగిత్యాల ఐ ఎం ఏ కార్యదర్శి డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ పాత్రికేయులు టి. వి. సూర్యం, కళాశ్రీ అధినేత గుండేటి రాజు అభినందలు తెలిపారు.



## బతికేపల్లి పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడుగా బింగీ తిరుపతి

**(కుమారస్వామి ప్రజాతీర్పు, జగిత్యాల రూరల్ )జూలై 26**

జగిత్యాల జిల్లాపెగడపల్లి మండలం లోని బతికేపల్లి గ్రామ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు గా బింగీ తిరుపతి ఎన్నిక అయ్యారు. ఈ మేరకు పద్మశాలి సేవా సంఘం లో ఎన్నికలు నిర్వహించగా అధ్యక్షుడిగా బింగీ తిరుపతి 122 ఓట్ల.మెజారిటీతో గెలుపొందారు. ప్రధాన కార్యదర్శి గా స్వర్గం సత్తయ్య,కోశాధికారిగా నల్ల మహేష్,ఉపాధ్యక్షుడిగా కోమాకుల రమేష్,సంయుక్త కార్యదర్శి గా పెంట రామ కృష్ణ ఎన్నిక అయ్యారు. ఈ సందర్భంగా గెలుపొందిన నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి పాటుపడుతూ సంఘం ఐక్యతకు కృషి చేస్తామని తెలిపారు.ఎన్నికైన కార్యవర్గ సభ్యులను మాజీ అధ్యక్షుడు ఎలగొండ వెంకట రమణ,మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు గాజుల గంగ మల్లేశం,మండల కార్యవర్గ సభ్యులు బోగ గోపి కృష్ణ,అందే వెంకటేశం,గాలిపెల్లి సత్తయ్య లు అభినందించారు.

# రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యం

- ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు ) జులై 26**



ఇల్లందు :ఆదివారం అయిత కాంప్లెక్స్ నందు పట్టణ అధ్యక్షుడు బో ళ్ళ సూర్యం అధ్యక్షతన జరిగిన బిఎల్ఎల సమావేశంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య ,జిల్లా అధ్యక్షులు తోట దేవి ప్రసన్న మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి సానుకూలంగా ఉన్న ఆదివాసి, లంబాడ, మైనార్టీ కులాలకు చెందిన ఓట్లను తగ్గించడమే లక్ష్యంగా బిజెపి ప్రభుత్వం ఎస్సార్ ను సృష్టించి పశ్చిమ బెంగాల్, బీహార్ రాష్ట్రాలలో బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, అదేవిధంగా దక్షిణ రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ఎస్ ఐ ఆర్ పేరుతో మైనార్టీ, లంబాడా, ఆదివాసి ఓట్లను తొలగించడమే లక్ష్యంగా పనిచేస్తుందని ప్రతి ఒక్క బీఎల్ఏ కార్యకర్తలు వారి ఓట్లను క్షుణ్ణంగా పరిశీలించి నియోజకవర్గంలో ఓట్లను పోకుండా చూడాలని ఆదేశించారు. ఇప్పటికీ ఇల్లందు నియోజకవర్గంలో 20,332 ఎస్సార్ ఫామ్స్ ను అందించలేదని ఆయా గ్రామపంచాయతీ, వార్డులో ఉన్న బిఎల్ ఎ లశీదరూ వారి ప్రతి ఇంటిని చేరుకొని వారి సర్ ఫారాలను సేకరించాలని, అలాగే 18 సంవత్సరాలు నిండిన నూతన ఓట్లను చేర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ చైర్మన్ కిరణ్ మిత్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, జిల్లా యూత్ అధ్యక్షుడు చీకటి కార్తీక్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ జీవి భద్రం, ఎట్టి హరికృష్ణ, మైనార్టీ జిల్లా అధ్యక్షులు నయం, ఖమ్మం జిల్లా నాయకులు పుచ్చకాయల వీరభద్రం, పతే అహ్మద్, ఇల్లందు మండల అధ్యక్షులు మండల రాము, టేకులపల్లి అధ్యక్షుడు లక్కినేని శ్యామ్మోహన్, కామే పెల్లి మండల అధ్యక్షుడు గుజ్జర్లపూడి రాంబాబు, బయ్యారం మండల అధ్యక్షుడు సీతారామరెడ్డి, గార్ల మండల అధ్యక్షుడు తాళ్లపల్లి కృష్ణ, సర్పంచులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## బీర్పూర్ 7వ వార్డు ప్రజలకు తీరిన లో-వోల్టేజ్ సమస్య

- నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు!

**బీర్పూర్ జులై 26 (ప్రజా తీర్పు )**



బీర్పూర్ గ్రామ 7వ వార్డులో గత కొన్ని రోజులుగా తీవ్రమైన లో-వోల్టేజ్ ( లో వోల్టేజి ) మరియు తరచుగా విద్యుత్ అంతరాయం కలగడం వల్ల వార్డ్ ప్రజలు పడుతున్న ఇబ్బందులను మన సర్పంచ్ శ్రీ ఎలమాట్ల హరీష్ తక్షణమే గుర్తించారు ప్రజల కష్టాలను ఆలస్యం చేయకుండా స్పందించిన సర్పంచ్ హరీష్ వెంటనే విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాస్ మరియు లైన్‌మెన్ సతీష్ తో ప్రత్యేకంగా మాట్లాడారు. గ్రామంలోని విద్యుత్ సమస్య తీవ్రతను వారికి వివరిస్తూ, కొత్త ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు అయ్యేలా చొరవ తీసుకున్నారు. సర్పంచ్ సమర్థవంతమైన నాయకత్వం, విద్యుత్ అధికారుల వేగవంతమైన స్పందనతో ఈరోజు నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందిలి. ప్రజల సమస్య తెలిసిన వెంటనే రంగంలోకి దిగి, అధికారులతో మాట్లాడి వేగంగా సమస్య పరిష్కరించిన సర్పంచ్ శ్రీ ఎలమాట్ల హరీష్ ప్రజా సమస్యల పట్ల బాధ్యతగా వ్యవహరించి త్వరితగతిన స్పందించిన ఏ ఈ శ్రీనివాస్ కి మరియు లైన్‌మెన్ సతీష్ కి 7వ వార్డు ప్రజలు, గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నారులిఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా కడీసీసీబీ మెంబర్ ముప్పాళ్ళ రాంచందర్ రావు ఉపసర్పంచ్ జితేందర్ వార్డ్ మెంబర్ మంద సుభాష్ గారు, గ్రామ ఒ విద్యుత్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## మడేలమ్మ ఆలయానికి ఆర్థిక సహాయం అందజేసిన డోర్నకల్ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్

- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం గౌడ్ చేతుల మీదుగా అందజేత...

**కురవి జులై 26 (ప్రజా తీర్పు విలేఖరి):**

రజకుల ఆరాధ్యదైవం మడేలమ్మ ఆలయ నిర్మాణానికి డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డా.రామచంద్రు నాయక్ ఆలయానికి ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ ఆర్థిక సహాయాన్ని కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం గౌడ్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రజకుల సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నూరి వెంకన్న, స్థానిక సర్పంచ్ చింతమల్ల ప్రవీణ్ కుమార్,ఉపసర్పంచ్ దయ్యాల శ్రీధర్ గౌడ్, గొల్లపల్లి రజనీకాంత్, మోదుగుల గూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనబత్తుల ఉపేందర్, మాజీ అధ్యక్షులు కోడి రాములు,గడీల పుల్లయ్య,మాధ మల్లయ్య,బి ఎల్ ఏ మాధ శ్రీకాంత్, బస్వ మనోహార్(మణి), అనబత్తుల వెంకటేష్,రజక సంఘం నాయకులు రాచమల్ల యాదగిరి, రమేష్, మల్లయ్య,వెంకటయ్య, బిక్షం,వీరయ్య,చిన్నూరి మల్లయ్య, యూత్ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

## వాగులో దూకి వ్యక్తి మృతి

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి) జూలై 26 :**



మానసిక స్థితి కోల్పోయి బ్రిడ్జి పైనుండి వాగులో దూకి వ్యక్తి మృతి చెందిన ఘటన వెల్గటూర్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వెల్గటూర్ ఎస్సై పి. ఉదయ్ కుమార్ కథనం మేరకు ఉట్నూర్ గ్రామానికి చెందిన పల్లపు భూమన్న(35) కొంతకాలంగా మద్యానికి బానిసై మానసిక స్థితి సరిగా లేక విచిత్రంగా ప్రవర్తిస్తూ, కుటుంబ సభ్యులను కారణం లేకుండా దుర్భాషలాడేవాడని, ఈనెల 24న సాయంత్రం ఇంటి నుండి వెళ్లిన భూమన్న అదే రోజు రాత్రి వెల్గటూర్ శివారులోని బ్రిడ్జిపై నుండి నీటిలోకి దూకి చనిపోయాడు. తన భర్త మద్యానికి బానిసై మానసిక స్థితి కోల్పోవడంతో ఈ ఘటనకు పాల్పడ్డాడని, అతని మరణంపై ఎవరి పట్ల ఎలాంటి అనుమానం లేదని మృతుని భార్య పల్లపు లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, శవ పంచనామా, పోస్టుమార్టం పూర్తి చేసి, మృతదేహాన్ని కుటుంబ సభ్యులు అప్పగించామని, ఈ ఘటనపై విచారణ కొనసాగుతున్నట్లు ఎస్సై ఉదయ్ కుమార్ వెల్లడించారు.

## ఎస్సీ సెల్ జిల్లా, మండల అధ్యక్షుల ప్రమాణ స్వీకారం ఘనంగా

**కొత్తగూడెం జూలై 26 (ప్రజా తీర్పు)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం క్లబ్‌లో నిర్వహించిన కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు, మండల అధ్యక్షుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా పసుపులేటి వీరబాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ తదితర బడుగు వర్గాలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని కోరుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి కార్యకర్తకు, ప్రజలకు అండగా ఉంటారని అన్నారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాయకులు, జిల్లా, మండల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కూకట్పల్లి కోర్టు వద్ద న్యాయవాదుల ఆధ్వర్యంలో ఘనంగా ఆషాడ మాస బోనాల పండుగ

**కూకట్‌పల్లి, జూలై 26 (ప్రజాతీర్పు)**

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఆషాడ మాస బోనాల మహోత్సవ వేడుకల్లో భాగంగా కూకట్పల్లి కోర్టు న్యాయవాదులు,బార్ సోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం కోర్టు ప్రాంగణం వద్ద బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఆదివారం కూకట్పల్లి కోర్టు వద్ద నుంచి డప్పు దరువుల మధ్య బోనాల ఊరేగింపు, శివసత్తులు పోతరాజుల నృత్యాల నడుమ మహిళా న్యాయవాదులు నైవేద్యంతో కూడిన బోనాలతో ములకత్తచెరువు కట్ట మైసమ్మ దేవాలయం వరకు వచ్చి అమ్మవారికి సమర్పించుకున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఆషాడమాసం లో న్యాయవాదులు బోనాల జాతరను అత్యంత వైభవంగా జరుపుకోవడం ఆనవాయితుగా వస్తుంది. ఇందులో భాగంగా ఈ ఏడాది బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. న్యాయవాదుల వారి కుటుంబ సభ్యులతో ఈ వేడుకల్లో పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను స్వీకరించారు. కూకట్పల్లి కోర్ట్ బారసోసియేషన్ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి కే సురేందర్ గౌడ్, ఉపాధ్యక్షులు సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శి శివకుమార్ గౌడ్, కల్చరల్ సెక్రటరీ శ్రీలత, శ్రీదేవి, లైబ్రరీ సెక్రెటరీ రాణి, కార్యవర్గ సభ్యులు, న్యాయవాదులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## గొల్లపెల్లి మండలం కోస్న పల్లిలో మహిళ మిస్సింగ్ కేసు నమోదు

**( కుమారస్వామి ప్రజాతీర్పు జగిత్యాల రూరల్) జూలై26**



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం కోస్నపల్లి (రంగడమునిపల్లి) గ్రామానికి చెందిన తమ్మల్ల లచ్చవ్వ, భర్త కొమురయ్య, వయస్సు సుమారు 75 సంవత్సరాలు, అదృశ్యమైనట్లు ఆమె కుమారుడు తమ్మల్ల మల్లేశం గొల్లపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు గొల్లపెల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించినట్టు ఎస్సై ఎం కృష్ణసాగర్ రెడ్డి తెలిపారు వృద్ధురాలి ఆచూకీ తెలిసినవారు సమాచారం అందించాలని కోరారు.

## విద్యతోనే అభివృద్ధి సాధ్యం

### దళిత రత్న అవార్డు గ్రహీత అయ్యాల సంతోష్



**మద్నూర్/జులై 26 (ప్రజా తీర్పు)**

మద్నూర్ మండల కేంద్రంలోని వైఎస్సార్ కాలనీలో ఎస్సీ కమ్యూనిటీలోని అత్యంత వెనుకబడిన బేడా బుడగ జంగం కాలనీలో ఆదివారం సామాజిక కార్యకర్త, దళిత రత్న అవార్డు గ్రహీత అయ్యల సంతోష్ విద్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తల్లిదండ్రులు పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ప్రభుత్వం కల్పిస్తున్న పాఠశాలలు, వసతి సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చదువుతోనే సమాజంలో గౌరవం, ఉన్నత స్థానం సాధ్యమని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్లను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి సాధించాలని పిలుపునిచ్చారు. మద్యానికి బానిస కాకుండా కుటుంబ భవిష్యత్తును కాపాడుకోవాలని, నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో లక్ష్మణ్, అంజీ, సాయిలు, అశోక్, గంగారాం, రమేష్, ఎల్లప్ప, సుశీల, రత్నవ్వ, మారవ్వ, పోషన్న తదితరులు పాల్గొన్నారు.



## దివ్యాంగులను సానుభూతితో కాకుండా సమానత్వ దృక్పథంతో చూడాలి..

- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..
- దివ్యాంగులకు నియో ఫ్లై బోల్ట్ పవర్ వీల్‌చైర్ల పంపిణీ చేసిన మంత్రి అడ్లూరి, ఎమ్మెల్యే నవీన్ యాదవ్.।

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) జూలై 26**

దివ్యాంగులను సమాజంలో సానుభూతితో కాకుండా సమానత్వ దృక్పథంతో చూడాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. దివ్యాంగులకు చేయూత ఇచ్చే కార్యక్రమంలో భాగంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని యూసుఫ్‌గూడ మహమూద్ ప్యారడైజ్ ఫంక్షన్ హాల్‌లో హ్యుందాయ్ మొబిస్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన (యాక్సెసిబిలిటీ అండ్ ఫ్రీడమ్) కార్యక్రమంలో దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి, దివ్యాంగులు, వృద్ధులు ఁ ట్రాన్స్‌జెండర్ల సాధికారత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన 90 మంది దివ్యాంగులకు నియో ఫ్లై బోల్ట్ పవర్ వీల్‌చైర్లన్లు ఈసందర్భంగా హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం, సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది అన్నారు. ప్రభుత్వంతో పాటు కార్పొరేట్ సంస్థలు సామాజిక బాధ్యతలో భాగంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. మానవతా దృక్పథంతో కాకుండా సమానత్వ దృక్పథంతో చూడాలని మంత్రి అడ్లూరి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సోషల్ వర్కర్ చిన్న శ్రీశైలం యాదవ్, జాతీయ దివ్యాంగుల హక్కుల సంఘం అధ్యక్షులు తుడుం రాజేందర్, దివ్యాంగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు షఫీ అహ్మద్ ఖాన్, ప్రభాంజాన, జూ= జయశ్రీ పాల్గొన్నారు.

# జనసేన ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతుంది

- కాంగ్రెస్ హామీల అమలులో వైఫల్యం.. ప్రజా సమస్యలపై నిరంతర పోరాటమే లక్ష్యం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలై 26 (ప్రజా తీర్పు)**



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల అమలులో పూర్తిగా విఫలమైందని, ప్రజా సమస్యలను గాలికి వదిలేసిందని జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు, రాష్ట్ర చేరికల కమిటీ సభ్యులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్, వైద్య ఆరోగ్యశాఖ మాజీ సంచాలకులు డాక్టర్ గడల శ్రీనివాసరావు విమర్శించారు. ఆదివారం జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారమే జనసేన ప్రధాన లక్ష్యమని, తెలంగాణలో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా పార్టీ ఎదుగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 42 పేజీల మేనిఫెస్టోలో 400 హామీలు ఇచ్చి, అందులో 20 శాతం హామీలు కూడా అమలు చేయలేదని విమర్శించారు. రెండున్నరేళ్ల పాలనలో రైతులు, యువత, మహిళలు, నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఎల్‌నినో ప్రభావాన్ని ముందుగానే అంచనా వేసి రైతులను ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు మళ్లించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని ఆరోపించారు. యూరియా యాప్‌పై రైతులకు సరైన అవగాహన కల్పించలేదని, యాప్ సక్రమంగా పనిచేయక రైతులు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ ప్రజా సమస్యల పరిష్కారంలో ఎలాంటి పురోగతి లేదన్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్‌ఎస్ కూడా ప్రజా సమస్యలను విస్మరించి కాంగ్రెస్‌కు బీ–టీమ్‌లా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీల ఆరోగ్య సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, మలేరియా నివారణ చర్యలు, ఫాగింగ్, స్ప్రేయింగ్, దోమతెరల పంపిణీ వంటి అంశాల్లో నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీ పరిస్థితులు ఏర్పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. పోడు భూముల సమస్యపై కూడా ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని, అశ్వాపురం ప్రాంతంలో జీవనోపాధి కోసం సాగు చేస్తున్న ఆదివాసి మహిళలపై దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. అమాయక గిరిజనులపై దాడులు చేయడం దుర్మార్గమని, ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు. కొత్తగూడెం నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రభుత్వానికి సహకరించడం తప్ప ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేయడం లేదని విమర్శించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో యువతకు ఉపాధి కల్పించే కొత్త పరిశ్రమలు తీసుకురావడంలో ప్రభుత్వం విఫలమైందని, కేటీపీఎస్ రెండో దశను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికుల సమస్యలను కూడా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి ప్రజా సమస్యలపై పోరాడుతూనే ఉందని, ప్రజల కేంద్రంగా పరిపాలన జరగాలన్నదే పార్టీ లక్ష్యమని చెప్పారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పార్టీ బలోపేతంపై ప్రత్యేక దృష్టి పెట్టామని, రానున్న అన్ని ఎన్నికల్లో పోటీ చేసి పది అసెంబ్లీ స్థానాల్లో కనీసం ఐదు స్థానాలు, ఒక పార్లమెంట్ స్థానంలో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం ఆగస్టు 2న దమ్మపేటలో నిర్వహించనున్న జనసేన పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి సంబంధించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. సమావేశాన్ని విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జనసేన రాష్ట్ర నాయకులు రాము యాదవ్, ఖమ్మం జిల్లా ఇన్‌చార్జి మిరియాల రామకృష్ణ, జిల్లా నాయకులు సాదిక్, వీర మహిళ దివ్య, సౌజన్య, ములకలపల్లి మండల అధ్యక్షుడు తాటికొండ ప్రవీణ్, చంద్రుగొండ మండల అధ్యక్షుడు వేణు, దమ్మపేట మండల అధ్యక్షుడు రహీం, జూలూరుపాడు మండల అధ్యక్షుడు ఉషికల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## కురవి మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు గా నూకల వేణు గోపాల్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక

**కురవి జులై 26 (ప్రజా తీర్పు విలేఖరి):**

మహబూబాబాద్ జిల్లా కురవి గ్రామ పార్టీ ఫోరమ్ అధ్యక్షులు గా ఎకగ్రీవశీ గా తీర్మానం చేసిన కురవి మండల సర్పంచ్ లు. కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం సమక్షంలో మొగిలిచర్ల గ్రామశీ లో జరిగిన సమావేశంలో డోర్నకల్ శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ డా. రాంచంద్రునాయక్ ఆదేశాలను సారంగా సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులుగా నూకుల వేణుగోపాల్ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్,కురవి శ్రీ వీరభద్ర స్వామి ఆలయ చైర్మెన్ కోర్ని రవీందర్ రెడ్డి,జిల్లా సెక్రటరీ బాధావత్ రాము నాయక్,టీపీసీసీ డాక్టర్స్ సెల్ జనరల్ సెక్రటరీ డా. వీరన్న నాయక్, మండల నాయకులు డా. కరుణాకర్, సర్పంచ్ లు తోడుసు నాగార్జున, నీలం వెంకన్న,కవిత – సుధాకర్,మాదవి నాగన్న,శీరీష – మధు, చింతమల్ల ప్రవీణ్,గోపానాయక్, స్వరూప – హరిలాల్,బానోతు శివాలాల్, గౌతమీ వెంకన్న, బోడ జమా, భూక్య నీలా మంగీలాల్, గౌతమీ వెంకన్న, బాధవత్ కమల్లీ, బానోత్ రమేష్, జోతి నరేందర్, బానోత్ లాల్ సింగ్, గుగలోత్ రోజా నాగేష్, బాధవత్ బిక్కు,రాజేశ్వరి, రామకృష్ణ లు పాల్గొన్నారు.



## సుజాతనగర్ మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ కార్యదర్శిగా సిద్దెల నరేంద్ర నియామకం

**సుజాతనగర్ జూలై 26 (ప్రజా తీర్పు)**

సుజాతనగర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కార్యదర్శిగా యువ నాయకుడు సిద్దెల నరేంద్రను నియమించారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవి ప్రసన్న, టీపీసీసీ కార్యదర్శి నాగా సీతారాములు చేతుల మీదుగా ఆయన నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు సిద్దెల నరేంద్రకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, పార్టీ బలోపేతం కోసం, ఎస్సీ సెల్ అభివృద్ధికి సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. సిద్దెల నరేంద్ర మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం, పార్టీ అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా అంబేద్కర్ జాతీయ ఫెలోషిప్ అవార్డు గ్రహీత సిద్దెల రవి నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిద్దెల నరేంద్రకు అభినందనలు తెలియజేస్తూ, ఆయన విజయవంతంగా సేవలందించాలని ఆకాంక్షించారు.



## తుంగూర్ గ్రామంలో ఉచిత వైద్య శిఖరం

**బీర్పూర్ జులై 26(ప్రజా తీర్పు)**

బీర్పూర్ మండలం తుంగూర్ గ్రామం లో ఉన్నంత ప్రాథమిక పాఠశాల లో ఉచిత చర్మ య్యదుల శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది డాక్టర్ ఎనగందుల నరేష్ సుమారు 300 పైగా చిన్న పిల్లలు కు ఆస్టల్ వెళ్ళేటప్పుడు ఎలార్జ రాకుండా జాగ్రత్త తెలియ జేశారు మంది కి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది తుంగూర్ గ్రామ సర్పంచ్ అర్సకోట రాజగోపాల్ గౌడ్ ముఖ్య అతితులు వార్డ్ సభ్యులు ఈ శిబిరం ని శీలం లీగన్న మ్యాడ శ్రీనివాస్ ఆర్.ఎం.పి శనిగరపు రవీందర్ మామిడి పెల్లి లింగన్న బొమ్మిడి వెంకటేష్ సిలివేరు రమేష్ బేర మహేష్ బండారి తిరుపతి మరియు గ్రామ ప్రజలు చాలా సంతోషం వక్తం సేశారు మండలం ప్రతి గ్రామం నుశీడి ప్రజలు వచ్చారు

## యువత పోరాటమే కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా - శ్రీనివాస్ రాంటెంకి

**(దండే భూమన్న ప్రజా తీర్పు మంచిర్యాల జిల్లా ప్రతినిధి) జూలై 26**



బెల్లంపల్లి : నీట్ పేపర్ లేకేజీ కి వ్యతిరేకంగా కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేసి నీట్ విద్యార్థులను ఆదుకోవాలని దేశం లోని యువత పార్లమెంట్ ముట్టడికి పిలుపునిచ్చింది. ఈ ఉద్యమానికి వేలాది మందిగా తరలి మద్దతు గా నిలిచింది ఉద్యమం ఉదృతం కావడం తో కేంద్రం నిరసన కారులతో చర్చలు జరిపి డెడ్ లైన్ పెట్టింది డెడ్ లైన్ కు ముందే కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ శనివారం తన పదవికి రాజీనామా చేశారు. యువకులు తలుచుకుంటే దేశ రాజాకీయాలె తల క్రిందులు అవుతాయాని తెలంగాణ రాజ్యాధికార పార్టీ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రాంటెంకి హెచ్చరించారు. సుప్రీం కోర్ట్ సీ.జె.ఐ యువత బద్ధకస్థులు బొద్దింక పురుగుల్లా తయారు అయ్యారు అనే విమర్శలకు కారనంగా ఈ జెంజి ఉద్యమానికి దారి తీసిందని "యూత్ పవర్ ఈస్ నేషనల్ పవర్" యువత తలుచుకుంటే ఏద్దైనా సాదిస్తారాని ఈ ఉద్యమం ద్వారా తెలిసు కోవాలని ఇకనైనా కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యే, ఎంపీ లు బాధ్యత గా పని చేయాలని కోరారు.

# తిరుమలగిరి అంబేద్కర్ కాలనీలో పోలీసు కార్డాన్ సెర్చ్

- తనిఖీల్లో పాల్గొన్న 80 మంది పోలీస్ సిబ్బంది
- 37 బైక్‌లు, 3 ఆటోలు సీజ్ కాలనీలో ప్రతి ఇల్లు తనిఖీ
- అనుమానితుల వేలిముద్రల తనిఖీ

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) జూలై 26**



సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు నేరాల నివారణే ధ్యేయంగా పోలీసులు ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా ఈరోజు తెల్లవారుజామున తిరుమలగిరి పట్టణంలోని అంబేద్కర్ నగర్‌లో సూర్యాపేట డిఎస్పీ ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో భారీ కార్డాన్ సెర్చ్ నిర్వహించారు. ఈ ముమ్మర తనిఖీల్లో సరైన పత్రాలు లేని 37 మోటార్ సైకిళ్లను, 3 ఆటోలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డిఎస్పీతో పాటు ముగ్గురు సిఐలు, 8 మంది ఎస్ఐలు సహా మొత్తం 70 మంది పోలీస్ సిబ్బంది ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారు. కాలనీలోని ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేయడంతో పాటు, అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తుల వేలిముద్రలను బయోమెట్రిక్ పరికరాల ద్వారా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సూర్యాపేట డిఎస్పీ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ:"ప్రజలకు మెరుగైన భద్రత కల్పించడం, వారిలో పోలీసుల పట్ల నమ్మకాన్ని పెంపొందించడం కోసమే ఈ కార్డాన్ సెర్చ్ నిర్వహించాం. అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలు, డ్రగ్స్ సరఫరాను నిరోధించడంతో పాటు కొత్త వ్యక్తుల కదలికలపై నిరంతర నిఘా ఉంచాం. వాహనదారులు రోడ్డు ప్రయాణ సమయంలో తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలి, వాహనాలకు సంబంధించిన అన్ని అనుమతి పత్రాలను కలిగి ఉండాలి. యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా, తమ ఉజ్వల భవితవ్యం కోసం కష్టపడి పైకి రావాలి." అని పిలుపునిచ్చారు.

# పోలీసు సిబ్బందికి ఉచిత వైద్య శిబిరం, లివర్ ఫైబ్రోస్కాన్, ఆరోగ్య, ఆహార నియమాల పట్ల అవగాహన సదస్సు

- కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్
- పోలీస్ ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు వేగవంతమైన సేవలు.
- ఆరోగ్యవంతమైన జీవనానికి మంచి ఆహారపు అలవాట్లు కలిగి ఉండాలి.
- ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణం అందరి బాధ్యత.
- పోలీసు ప్రజలకు సేవలు అందించడంలో సమయస్ఫూర్తి తో పని చేయాలి.



**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) జూలై 26**

పోలీసు సిబ్బంది, వారి కుటుంబాల సంక్షేమమే ధ్యేయంగా ఎస్పీ నరసింహ ఐపిఎస్ గారు అధ్వర్యంలో సూర్యాపేట జిల్లా పోలీసు శాఖ, పట్టణంలోని ప్రముఖ డివైన్ టచ్ హాస్పటల్ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా పోలీసులకు ఉచిత లివర్ సంబంధ, రక్త సంబంధ వైద్య పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో పోలీసు సిబ్బందికి అత్యంత ఖరీదైన లివర్ ఫైబ్రోస్కాన్ పరీక్షలను ఉచితంగా చేశారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారు, అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డివైన్ టచ్ హాస్పటల్ డాక్టర్ విజయ మోహన్, సంధ్య మోహన్ మరియు డీఎస్పీలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సదుపాయాన్ని 200 మంది పోలీసు సిబ్బంది సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారు మాట్లాడుతూ.. నిత్యం ప్రజా రక్షణలో అనుక్షణం పని చేస్తూ బిజిగా ఉంటూ పోలీసు సిబ్బంది తమ ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేస్తున్నారని అన్నారు. పోలీసు సిబ్బంది మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే ప్రజలకు మరింత వేగంగా, సమర్థవంతంగా పోలీసు సేవలు అందించగలరని ఆయన పేర్కొన్నారు. సిబ్బంది ఆరోగ్యం, సంక్షేమం కోసం అనుక్షణం కృషి చేస్తానని, అందులో భాగంగానే అత్యంత ఖరీదైన లివర్ ఫైబ్రోస్కాన్ పరీక్షలను ఉచితంగా చేయిస్తున్నట్లు తెలిపారు. మానవ శరీరంలో లివర్ అత్యంత ముఖ్యమైన అవయవమని, మంచి ఆహార అలవాట్లను అలవర్చుకోవడం ద్వారా కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవచ్చని సూచించారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం మన అందరి బాధ్యత అని ఎస్పీ స్పష్టం చేశారు. లివర్ అనేది మానవ శరీరం అత్యంత ముఖ్యమైన అవవయవం అన్నారు. మంచి ఆహార అలవాట్లతో లివర్ ఆరోగ్యంగా ఉంటుంది అన్నారు. సిబ్బంది సమయస్ఫూర్తితో విధులు నిర్వర్తించి ప్రజలకు పోలీసు సేవలు అందించాలని కోరారు. వత్తిడి లేకుండా పని చేయాలని సూచించారు. ఉద్యోగం తో పాటుగా కుటుంబ సభ్యులతో గడపడం ముఖ్యం అన్నారు. ఎల్లప్పుడూ వ్యాయామం చేయడం, మంచి ఆహారం తీసుకోవడం వల్ల ఉత్సాహంగా ఉంటాం అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగిస్తాం అని తెలిపారు. పోలీసుల కోసం ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడానికి ముందుకు వచ్చిన డివైన్ టచ్ హాస్పటల్ యాజమాన్యానికి, డాక్టర్ విజయ మోహన్, సంధ్య మోహన్ బృందానికి ఎస్పీ గారు పోలీసు శాఖ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు మరియు అభినందనలు తెలిపారు. అనంతరం డివైన్ టచ్ హాస్పటల్ డాక్టర్ విజయ మోహన్ గారు పోలీసు సిబ్బందికి ఆరోగ్యకరమైన జీవన విధానం, పాటించాల్సిన ఆహార నియమాలపై అవగాహన కల్పించారు. మానవ శరీరంలో లివర్ పనితీరు, లివర్ వ్యాధులు వచ్చే సంకేతాలు, వాటి పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన వివరించారు. పోలీసు సిబ్బంది ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డీఎస్పీలు ప్రసన్న కుమార్, నరసింహ చారి, డాక్టర్ విజయ మోహన్, సంధ్య మోహన్, సీఐ వెంకటయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ప్రవీణ్ కుమార్, జానయ్య, ఆర్ఎస్ఐలు సురేష్, సాయిరాం, కె. అశోక్, ఎం. అశోక్, రాజశేఖర్, అన్వర్, ఎస్ఐలు సందీప్, గోపి, అజయ్ మరియు పెద్ద సంఖ్యలో పోలీసు సిబ్బంది పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

## నర్సింగ్ రావు పల్లి చౌరస్తాలో చాయ్ పై చర్చ

### ప్రజల సమస్యలు స్వయంగా విన్న ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు, డిసిసి అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్

**నిజాంసాగర్ /జులై 26( ప్రజా తీర్పు):**



నిజాంసాగర్ మండలం లోని నర్సింగ్ రావుపల్లి చౌరస్తాలో ఉన్న ఓ హోటల్‌లో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు, కామారెడ్డి డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ స్థానిక ప్రజలతో కలిసి టీ తాగుతూ ఆత్మీయంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల సమస్యలు, అభిప్రాయాలు, స్థానిక అవసరాలను అడిగి తెలుసుకున్నారు.ప్రజలు చెప్పిన సమస్యలను ఓపికగా విన్న నాయకులు, వాటి పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ప్రజల మధ్యకు వెళ్లి వారి కష్టసుఖాలు తెలుసుకోవడం ప్రజాప్రతినిధుల బాధ్యత అని పేర్కొంటూ, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పంబి శ్రీనివాస్ మృతికి శ్రద్ధాంజలి ఘటించి

### వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన టీ పి సి సి సభ్యులు పెండెం రామానంద్

**నర్సంపేట టౌన్ జూలై 26 ప్రజా తీర్పు**



నర్సంపేట పట్టణ అధ్యక్షులు పంబి వంశీ పెద్దనాన్న కొడుకు కీర్తిశేషులు శ్రీ పంబి శ్రీనివాస్ నిన్న రాత్రి మరణించగా నేడు వారి మృతదేహం వద్ద శ్రద్ధాంజలి ఘటించి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ఈ కార్యక్రమంలో నర్సంపేట మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, 24వ వార్డు కౌన్సిలర్ బత్తిని రాజేందర్, మాజీ ఎంపిటిసి కాటా ప్రభాకర్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట పట్టణ కార్యదర్శి చిప్ప నాగ, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్, కాంగ్రెస్ నాయకులు మెరుగు కిరణ్, రాయపురపు రాజు, భూక్య గణేష్, తదితరులు పాల్గొన్నారు.



## జమ్మికుంటలో ఘనంగా అవొపా మెరిట్ అవార్డ్స్-2026 కార్యక్రమం

### ప్రతిభ గల విద్యార్థులకు అవార్డులు ప్రదానం

**జమ్మికుంట, జులై 26 ప్రజాతీర్పు (వంశీకృష్ణ)**

జమ్మికుంట పట్టణంలో ఆర్యవైశ్య అవొపా జమ్మికుంట ఆధ్వర్యంలో "అవొపా మెరిట్ అవార్డ్స్ 2026" కార్యక్రమం ఆదివారం ఘనంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంఘ సభ్యులు, పెద్దలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ మరియు ఇతర పోటీ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన ఆర్యవైశ్య విద్యార్థులను అవొపా సంఘం గుర్తించి మెమెంటోలు, ప్రశంసా పత్రాలతో సత్కరించింది. వేదికపై సంఘ ముఖ్య నాయకులు, అధికారులు పాల్గొని అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా అవొపా నాయకులు మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడమే ఈ అవార్డుల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రతి ఏటా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అవొపా అధ్యక్షులు అకినపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆవోప అధ్యక్షులు మల్లిపెద్ది శంకర్,కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కొమురవెల్లి వెంకటేశం, రాష్ట్ర ఉపాధ్యక్షులు వీరబోయిన రమేష్, సామానారాయణ, పివి రామకృష్ణ, జిల్లా బాధ్యులు ఐత సుధాకర్, మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్, ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు లెంకళ్లపల్లి శరత్ కుమార్,జమ్మికుంట అవొపా అధ్యక్షులు అకినపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నగేష్, మంచాల రాంబాబు,జోన్ ట్రెజరర్ బచ్చు రమేష్, సంఘ సభ్యులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇక ఇంధన స్వేచ్ఛ కోసం 'ఈ20 జనతా పార్టీ'

తన ఉద్యమంలో విజయవంతమైన దరిమిలా, ఇప్పుడు ఇంధన అంశంపై మరో సరికొత్త ఉద్యమం తెరపైకి వచ్చింది. 'ఈ20 జనతా పార్టీ' పేరుతో మొదలైన ఈ క్యాంపెయిన్‌లో పెట్రోల్ బంక్‌లలో ఈ20 ఇంధనంతో పాటు 100 శాతం శుద్ధమైన పెట్రోల్‌ను కూడా విక్రయించేలా చూస్తూ, వినియోగదారులకు ఎంపిక హక్కును ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. 'ఎక్స్' వేదికగా మలేషియా కేంద్రంగా పనిచేస్తున్నట్లుగా ఉన్న 'ఈ20 జనతా పార్టీ' తాము ఇంధనంలో ఇథనాల్ కలపడానికి వ్యతిరేకం కాదని, ప్రత్యామ్నాయాలు లేకపోవడాన్ని మాత్రమే వ్యతిరేకిస్తున్నట్లు స్పష్టం చేసింది. వాహనాల ట్యాంకుల్లో ఏ ఇంధనం వేయాలో నిర్ణయించుకునే స్వేచ్ఛను వినియోగదారులకే వదలాలన్నదే తమ డిమాండ్ అని తెలియజేసింది.



## తెలంగాణ ఉద్యమకారుల డిమాండ్లు వెంటనే అమలు చేయాలి

### మంథని ఉద్యమకారుల ఫోరం

**మంథని, జూలై-26 (ప్రజాతీర్పు)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి, వారి సమస్యలను పరిష్కరించాలని మంథని డివిజన్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు గోగుల రాజిరెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులకు ప్రభుత్వం తగిన గుర్తింపు, సంక్షేమం కల్పించడం తన బాధ్యత అని పేర్కొన్నారు. ఉద్యమకారుల కోసం ప్రత్యేక గురుకుల విద్యాసంస్థలను ప్రారంభించాలని, నిరుద్యోగ ఉద్యమకారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. అలాగే ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్ సౌకర్యాలు అందించడంతో పాటు సంక్షేమ పథకాలను తక్షణమే అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యమకారుల పిల్లలకు ప్రభుత్వ ఉద్యోగాల్లో 5 శాతం రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం త్యాగాలు చేసిన ఉద్యమకారులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, ఈ డిమాండ్ల సాధనకు ప్రజలు, ఉద్యమకారులు ఐక్యంగా మద్దతు ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది.



## అనారోగ్య సహవిద్యార్థికి రూ.1.06 లక్షల ఆర్థిక సాయం అందించిన మంథని 1988-89 ఎస్ఎస్‌సీ బ్యాచ్

**మంథని, జూలై-26 (ప్రజాతీర్పు)**

పూర్వ విద్యార్థుల మధ్య ఉన్న అనుబంధం, స్నేహబంధం ఎంత గొప్పదో మంథని 1988--89 ఎస్ఎస్‌సీ బ్యాచ్ మరోసారి చాటి చెప్పింది. తమ సహవిద్యార్థి మోహన్ అనారోగ్యంతో బాధపడుతున్నాడని తెలుసుకున్న వెంటనే "మంత్రపురి చేయూత" బృందం స్పందించి, బ్యాచ్ సభ్యుల సహకారంతో రూపాయలు 1,06,500 ఆర్థిక సహాయాన్ని సమీకరించి అందజేసింది. వివిధ ప్రాంతాల్లో, భిన్న వృత్తుల్లో స్థిరపడినప్పటికీ బ్యాచ్ సభ్యులు పరస్పర అనుబంధాన్ని కొనసాగిస్తూ, అవసరమైన సందర్భాల్లో ఒకరికొకరు అండగా నిలుస్తున్నారు. ఈ ఆర్థిక సహాయం వెనుక కేవలం విరాళం మాత్రమే కాకుండా స్నేహం, మానవత్వం, సామాజిక బాధ్యత దాగి ఉందని సభ్యులు తెలిపారు. పాఠశాల రోజుల అనుబంధాన్ని సేవా కార్యక్రమాలుగా మలుస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్న "మంత్రపురి చేయూత" బృందం, భవిష్యత్తులో కూడా అవసరంలో ఉన్న సహవిద్యార్థులు, ఇతరులకు సహాయం అందించేందుకు సిద్ధంగా ఉంటామని వెల్లడించింది. పూర్వ విద్యార్థుల ఈ ఐక్యత, సహృదయత అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.

## గుంతలమయమైన రోడ్డుతో నిత్యం నరకయాతన..

- రాచపల్లి ఆర్ అండ్ బి ప్రధాన రహదారి దుస్థితి
- ప్రమాదాల బారిన పడుతున్న ప్రజలు
- తక్షణమే మరమ్మతులు చేపట్టాలని అధికారులు, ప్రజాప్రతినిధులకు గ్రామస్తుల విజ్ఞప్తి

**జమ్మికుంట జూలై 26 ప్రజాతీర్పు**



కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలం రాచపల్లి గ్రామంలోని ఆర్ అండ్ బి ప్రధాన రహదారి పూర్తిగా దెబ్బతిని గుంతలమయంగా మారింది. రహదారి అధ్వాన్న పరిస్థితికి చేరుకోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోజూ ఈ రహదారిపై ప్రయాణించే విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు, మహిళలు, వృద్ధులు, వాహనదారులు నిత్యం అవస్థలు పడుతున్నారు.వర్షాలు కురిసిన ప్రతిసారి రోడ్డుపై నీరు నిలిచిపోవడంతో గుంతలు కనిపించక ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్‌లు, ఇతర వాహనాలు సైతం ఈ రహదారిపై ప్రయాణించేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని వారు తెలిపారు.ఈ రహదారి గ్రామానికి ప్రధాన మార్గం అయినప్పటికీ ఇప్పటి వరకు మరమ్మతులు చేపట్టకపోవడం పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు చేపట్టలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత ఆర్ అండ్ బి శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి రహదారిని పరిశీలించి తక్షణమే మరమ్మతు పనులు ప్రారంభించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. గ్రామ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని శాశ్వత పరిష్కారం చూపాలని, నాణ్యమైన రహదారిని నిర్మించాలని వారు కోరుతున్నారు.

## టైర్ పేలి టాటా ఏస్ బోల్తా.. పలువురికి స్వల్ప గాయాలు

**(నారు కట్ల మధు ప్రజా తీర్పు రాజన్న సిరిసిల్ల జిల్లా) జులై 26**



వేములవాడ పట్టణంలోని కోరుట్ల బస్టాప్ సమీపంలో ఆదివారం టాటా ఏస్ వాహనం ముందు టైర్ ఒక్కసారిగా పేలడంతో అదుపుతప్పి బోల్తా పడింది. అంజనీ నగర్ నుంచి చందుర్తి మండలం తిమ్మాపూర్‌కు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. వాహనంలో ఉన్న పలువురికి స్వల్ప గాయాలు కాగా, స్థానికులు వెంటనే సహాయక చర్యలు చేపట్టి అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## జగిత్యాలలో ఘనంగా జిల్లా స్థాయి తైక్వాండో పోటీలు

**కోరుట్ల జూలై 26 (ప్రజాతీర్పు)**




జూలై 26: జగిత్యాల జిల్లా పట్టణంలోని విరూపాక్షి కన్వెన్షన్ హాల్‌లో జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి తైక్వాండో పోటీలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ చైర్మన్ మంచాల కృష్ణ హాజరయ్యారు.ఈ సందర్భంగా పోటీల్లో ప్రతిభ కనబరిచి విజయం సాధించిన విద్యార్థులకు ముఖ్య అతిథులు, నిర్వాహకులు బహుమతులను అందజేశారు. అనంతరం ఆగస్టు 8వ తేదీ నుంచి 10వ తేదీ వరకు సబ్‌జూనియర్, జూనియర్ విభాగాల్లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీల కరపత్రాలను మంచాల కృష్ణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షుడు కోల గంగారం, వైస్ ప్రెసిడెంట్ నావనంది రమేష్, అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ జీవన్ రెడ్డి, డాక్టర్ భూమేష్ పాల్గొన్నారు. అలాగే కరీంనగర్ జిల్లా తైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ శ్రీగద సంతోష్, వైస్ ప్రెసిడెంట్ పెండ్లి రాజేందర్, పెద్దపల్లి జిల్లా జనరల్ సెక్రెటరీ సతీష్ కుమార్, సిరిసిల్ల జిల్లా జనరల్ సెక్రెటరీ మంగళగిరి శ్రీనివాస్‌తో పాటు కోచులు రాహుల్, నాగమణి, రమ్య, అంజలి, మణిదీప్, హైమావతి, ఈశ్వర్, లాస్య, పార్థు, అమిత్య తదితరులు పాల్గొన్నారు.ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ కోశాధికారి, జగిత్యాల జిల్లా సెక్రెటరీ గందే సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు.



# అక్రమంగా మద్యం అమ్మితే కఠిన చర్యలు: ఎక్సైజ్ సిఐ పవన్

**హుస్నాబాద్ జులై 26 రవీందర్ ప్రజా తీర్పు**

అక్రమంగా మద్యం అమ్మితే కఠిన చర్యలు తీసుకోబడతాయని ఎక్సైజ్ సీఐ పవన్ అన్నారు. వారు తెలిపిన వివరాల ప్రకారం... హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట మండలంలోని కట్కూరు గ్రామంలో పాఠశాలకు సమీపంలో ఉన్న శ్రీనివాస కిరాణా షాపులో అక్రమంగా మద్యం విక్రయాలు జరుపుతున్న బానోతు ఉమా అనే మహిళ వద్ద నుండి 6 లీటర్ల బీరు 3.7 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. అలాగే చాప గాని తండాలో తనిఖీలు నిర్వహించి గుగులోతు కొమురయ్య వద్ద నుండి 5 లీటర్ల బీరు,3.6 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకుని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. అక్రమంగా మద్యం అమ్మినా, విక్రయించినా తీవ్రమైన నేరంగా పరిగణించబడుతుందని, కఠిన చర్యలు తీసుకోబడతాయని, చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ తనిఖీలలో సవాల్ ఎక్సైజ్ ఎస్ఐ దామోదర్, హెడ్ కానిస్టేబుల్ కొండలరావు, కానిస్టేబుళ్లు సంపత్, శైలజ లు ఉన్నారు.

# దురంకార ప్రతి చర్య పై కేసు నమోదు

- దళిత మహిళా జర్నలిస్టును దూషించినందుకు ఎంపల్లి.పద్మా రెడ్డి పై కేసు నమోదు
- సిసిఎస్ ముసుగులో అవినీతి అక్రమాల దందాలు..?
- అక్రమాలకు కొమ్ము కాస్తున్న పద్మా రెడ్డి పై విచారణ..?
- కల్తీ పన్నీర్ వ్యవహారాన్ని ప్రశ్నించినందుకే దూషణాల దాడి .?
- అక్రమ దందాలకు అండగా నిలుస్తున్నారనే ఆరోపణలు
- పూర్తిస్థాయి దర్యాప్తు జరిపి నిజానిజాలు బయటపెట్టాలని ప్రజల డిమాండ్

**(వినోద్, ప్రజా తీర్పు, కుషాయిగూడ, మేడ్చల్ జిల్లా ) జూలై 26**



కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో దళిత మహిళా జర్నలిస్టును దూషించడం, బెదిరించడం వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటనలో ఎ.పద్మారెడ్డి పై "ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ" చట్టం కింద కేసు నమోదైనదని బాధితులు తెలిపారు. జర్నలిస్టు విధులు నిర్వహిస్తూ కుషాయిగూడ లోని మురళీకృష్ణ పార్లర్ లో కల్తీ పన్నీరు విక్రయాల అంశాన్ని వెలుగులోకి తీసుకురావడానికి ప్రయత్నించగా, ఆమెను లక్ష్యంగా చేసుకొని అత్యంత అసభ్య పదజాలాలతో దుర్భాషలాడటంతో పాటు రిపోర్టర్లను సైతం బెదిరించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్థానికంగా వినిపిస్తున్న ఆరోపణల ప్రకారం, అనేక వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటున్నారనే ప్రచారం సాగుతోంది. కల్తీ పనీర్ విక్రయాలపై ప్రశ్నించిన మహిళా జర్నలిస్టుపై తీవ్ర స్థాయిలో వ్యక్తిగత దూషణలకు దిగడమే కాకుండా, "రిపోర్టర్ల అంతు చూస్తా" "ముక్కు నేలకు రాయిస్తా" "పిచ్చకుంట్ల రిపోర్టర్లు" అంటూ హెచ్చరికలు చేశారని బాధితులు ఆరోపిస్తున్నారు. ఇదే మొదటిసారి కాదని, గతంలో కూడా ఆయనపై పలు ఆరోపణలు వచ్చినప్పటికీ ఎలాంటి కఠిన చర్యలు తీసుకోలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. గతంలో ఎమ్మెల్యేగా ఉన్న బేతి సుభాష్ రెడ్డి, ప్రస్తుత ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఇలా అధికార పార్టీ నాయకుల పేర్లు వినియోగిస్తూ స్థానికంగా సిసిఎస్(చర్లపల్లి కాలనీల సమైక్య) ని అడ్డుపెట్టుకొని అధ్యక్షుడిగా వ్యవహరిస్తూ ఏ ఉద్యోగం చేయకుండా కేవలం సెటిల్మెంట్లే జీవనోపాధిగా చేసుకొని అక్రమాలకు పాల్పడుతున్నారనే చర్చ ప్రజలలో కొనసాగుతోంది. వాస్తవానికి అక్రమాలకు మధ్యవర్తిగా వ్యవహరించడం వసూళ్లే ధ్యేయంగా పెట్టుకొని జీవించడం జరుగుతుందని, అయితే అవినీతి అక్రమాలను వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టులపైన బెదిరింపులకు పాల్పడుతూ వాస్తవాలను వెలుగులోకి తీసుకురాకుండా చేసి ప్రభుత్వ ఆదాయానికి గండి పడేటట్లు చేసిండన్న విమర్శలు ఏ. పద్మా రెడ్డి పై చాలా ఉన్నాయి. ఈ ఘటన జరిగి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి వారం రోజులు అయిన ఎఫ్ఐఆర్ నమోదు కాలేదు నిన్న 25 తేదీ నాడు జర్నలిస్టు సంఘాల ఒత్తిడితో కేసు నమోదు అయ్యింది అంటే ఎమ్మెల్యే బిఎల్ఆర్ ప్రభావం పోలీసు అధికారులపై ఎంత తీవ్రస్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు అని జర్నలిస్టు సంఘాలు మండిపడుతున్నాయి. కుషాయిగూడ పరిధిలో అక్రమ నిర్మాణాలు, అనుమతులు లేని షెడ్లు, నిబంధనలకు విరుద్ధంగా బోరింగ్‌లు, ఇతర అక్రమ కార్యకలాపాలకు ఆయన పూర్తిగా సహకరిస్తున్నారనే ఆరోపణలు కూడా స్థానికంగా వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారాల్లో ప్రజాప్రతినిదుల పేరును ఉపయోగించి వసూళ్లు జరిగాయనే అభియోగాలు కూడా ఉన్నాయి. ఈ విషయం తెలిసి ప్రజాప్రతినిధులు కూడా మౌనంగా ఉండడం వెనుక అంతర్యం ఏమిటో అర్థం కాని పరిస్థితి. అధికారులు గతంలో జరిగిన విషయాలపై కూడా సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను బయటపెట్టాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు. ఒక మహిళా జర్నలిస్టు తన వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తున్న సమయంలో ఆమెపై దుర్భాషలు మాట్లాడటం, బెదిరింపులకు దిగడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని జర్నలిస్టు సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటనా స్వేచ్ఛను, పత్రికా స్వేచ్ఛను అవినీతి అక్రమాలు చేసేవాళ్లు అణిచివేసే ప్రయత్నాలను సహించబోమని జర్నలిస్టు సంఘాలు హెచ్చరించాయి. ప్రజాప్రతినిధుల పేర్లు చెప్పుకొని చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే ప్రయత్నాలు జరిగితే వాటిపై ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం రాజీపడకుండా వ్యవహరించాలని ప్రజలు కోరుతున్నారు. సమాజంలో జరుగుతున్న అనేక అక్రమాలకు రాజకీయ అండ ఉందనే అనుమానాలు తొలగించాలంటే ఆరోపణలపై నిష్పక్షపాత దర్యాప్తు జరిపి, ఎవరైనా తప్పు చేసినట్లు తేలితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని జర్నలిస్టు సంఘాలు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై నమోదైన కేసు దర్యాప్తు పారదర్శకంగా సాగి, బాధితురాలికి న్యాయం జరగడంతో పాటు భవిష్యత్తులో జర్నలిస్టులపై బెదిరింపులు, దౌర్జన్యాలకు పాల్పడే వ్యక్తులపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని జర్నలిస్టు సంఘాలు కోరుతున్నాయి.

# బీఎస్ఎన్ఎల్ నయా బ్రాడ్‌బ్యాండ్ ప్లాన్లు.. కస్టమర్ల కోసం ప్రత్యేక ప్లాన్

ప్రభుత్వరంగ సంస్థ బీఎస్ఎన్ఎల్.. బ్రాడ్‌బ్యాండ్ కస్టమర్ల కోసం ప్రత్యేక ప్లాన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. 25 ఎంబీపీఎస్ స్పీడ్‌తో 700 జీబీ డాటా ప్లాన్‌ను ఆరు నెలల కాలపరిమితితో రూ.1,449కే అందిస్తున్నది. ఈ డాటా ప్లాన్ ముగిసిన తర్వాత డాటా వేగం 2 ఎంబీపీఎస్‌కు పడిపోనున్నది. గ్రామీణ ప్రాంతాల్లో ఉండేవారిని దృష్టిలో పెట్టుకొని బీఎస్ఎన్ఎల్ ఈ ప్లాన్‌ను ఆవిష్కరించింది. నెలవారి ప్లాన్ కూడా అందుబాటులోకి తీసుకొచ్చింది. నెలకు రూ.259 చొప్పున వసూలు చేస్తున్నది. అలాగే ఆరు నెలలు తీసుకున్నవారికి నెలకు రూ.241 పడనున్నది. దీంతోపాటు అన్‌లిమిటెడ్ వాయిస్ కాలింగ్, ల్యాండ్‌లైన్ ఫోన్‌ను కొనుగోలు చేయాల్సివుంటుందని తెలిపింది. ప్రస్తుతం మార్కెట్లో మిగతా సంస్థలు నెలకు రూ.1,000 కంటే అధికంగా వసూలు చేస్తున్నారు.

# కీసర చురస్తా లో ఘనంగా 233వ వారం జ్ఞానమాల కార్యక్రమం

**(వినోద్, కీసర, ప్రజా తీర్పు) జులై 26**

కీసర మండల అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో 233వ వారం జ్ఞానమాల కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన సంఘం సభ్యులు. మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కర్రె గణేష్ ఆహ్వానం మేరకు కార్యక్రమంకు ముఖ్య అతిథిగా కీసర డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గుర్రం శ్రీధర్ రెడ్డి విచ్చేసి భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి జ్ఞానమాల సమర్పించారు. అనంతరం తన పుట్టినరోజు వేడుకల్లో భాగంగా ఆ మహనీయుడి నీడలో కేక్ కట్ చేశారు. నేడు ఎక్కడ వేడుక జరుపుకోవడం ఎంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు. యువత కోసం రెండు రోజుల పాటు నిర్వహించిన వాలి బాల్ పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించడంతో పాటు కార్యక్రమంలో భాగంగా పరిశుద్ధ కార్మికులకు సహాయం చేశారు. కార్యక్రమంలో మండల అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు గోరంటి ప్రవీణ్, పులిపాక తిరుపతి, బొల్లి మహేష్, కోశాధికారి రొండ్ల మహేష్, సంయుక్త కార్యదర్శిలు తాళ్ళ కిరణ్, మంచాల మహేష్, కుర్రి పరమేష్, మండల అంబేద్కర్ సంఘం సోషల్ మీడియా అధ్యక్షుడు మొరుగు క్రాంతి కుమార్, మాజీ మండల



అంబేద్కర్ సంఘం కోశాధికారి కానుకుంట్ల శ్యాం కుమార్, కీసర బీఆర్ఎస్ అధ్యక్షులు చినింగని బాల్ రాజ్, ప్రధాన కార్యదర్శి రాగుల గణేష్, కీసర గుట్ట మాజీ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు బొడుసు రమేష్ యాదవ్, సీనియర్ అంబేద్కర్ సంఘం నాయకులు కుంటోళ్ల వెంకటేష్, శీలం మల్లేష్, కీసర బీఆర్ ఎస్ గ్రామశాఖ ఉపాధ్యక్షులు మిట్టపల్లి మహేష్ గౌడ్, బిసి సెల్ అధ్యక్షుడు మంత్రాల వెంకటేష్ ముదిరాజ్, యువత మండల ఉపాధ్యక్షుడు బండ్ల టింకు, గ్రామ యువత ఉపాధ్యక్షులు మిట్టపల్లి రాఘవేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మెట్టు పరమేష్ యాదవ్, రెడ్డబోయిన మహేష్ ముదిరాజ్, బిఆర్ఎస్వీ నాయకులు కుంభం ప్రశాంత్ ముదిరాజ్, నాయకులు మంత్రాల వెంకటేష్ (డి జె ), మిట్టపల్లి హరి గౌడ్, మొరుగు తిరుమల్ పలువురు పాల్గొన్నారు.



## సూర్యాపేటను బుల్లెట్ ట్రైన్ కారిడార్‌లో చేర్చి స్టేషన్ ఏర్పాటు చేయాలని జూలై 27న జరిగేరాస్తారోకో ను జయప్రదం చేయండి

### బుల్లెట్ ట్రైన్స్ సాధన సమితి పిలుపు

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) జూలై 26**

సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ సాధనకై జూలై 27న సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే భారీ రాస్తారోకోకు అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, జిల్లా ప్రజానికం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బుల్లెట్ ట్రైన్ సాధన సమితి కన్వీనర్ ఆరుట్ల జానకి రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో జరిగిన అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాల సంయుక్త సమావేశంలో ఆయన మాట్లాడుతూసూర్యాపేట జిల్లా కేంద్రం జాతీయ రహదారి--65పై ఉన్న ప్రధాన వాణిజ్య పట్టణమని, తెలంగాణ--ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య ప్రయాణించే ప్రజలకు కీలక రవాణా కేంద్రంగా నిలిచిందని పేర్కొన్నారు. వరి, పత్తి, ఎర్ర మిరప, జొన్న వంటి పంటల ఉత్పత్తి, పార్‌బాయిల్డ్ రైస్ మిల్లులు, విద్యా మరియు పారిశ్రామిక సంస్థలతో సూర్యాపేట ప్రాంతానికి ప్రత్యేక ప్రాధాన్యత ఉందని అన్నారు. గతంలో ప్రతిపాదించిన బుల్లెట్ ట్రైన్ అలైన్‌మెంట్‌లో సూర్యాపేటను చేర్చినప్పటికీ, ప్రస్తుతం పరిశీలిస్తున్న మూడో అలైన్‌మెంట్‌లో సూర్యాపేటను తొలగించడం సూర్యాపేట జిల్లా ప్రజలకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. సూర్యాపేట జిల్లాలో గత 20 సంవత్సరాలుగా రైల్వే మార్గం కోసం పోరాటాలు కొనసాగుతున్నాయని అన్నారు. సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ రాకుంటే సూర్యాపేట జిల్లా అందాకారంలోకి నెట్టబడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదు దశాబ్దాలుగా రైల్వే సౌకర్యం కోసం చిరకాలంగా సూర్యాపేట ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ సాధనకై ఈనెల 27న అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, ప్రజలందరితో కలిసి సూర్యాపేట జిల్లా కేంద్రంలో భారీ రాస్తారోకో నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ ఆందోళన కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ప్రజానీకం, అన్ని వర్గాల ప్రజలుఅధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉన్న ప్రజా ప్రతినిధులను, రాజకీయ పార్టీలను కలిసి చౌటుప్పల్ నుండి కోదాడ వరకు ఉద్యమాన్ని ఉధృతం చేయాలని సమావేశం నిర్ణయించిందన్నారు.తక్షణమే కేంద్ర ప్రభుత్వ దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లి, సూర్యాపేట ప్రజల అభిప్రాయాన్ని ప్రతిబింబించేల సిఫారసు చేయాలని స్థానిక ప్రజా ప్రతినిధులను, నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పెద్దిరెడ్డి రాజా, తండు శ్రీనివాస్ యాదవ్, ఊర రామ్మూర్తి యాదవ్, బిజెపి జిల్లా నాయకులు చల్ల మల్ల నరసింహ,సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు కునుకుంట్ల సైదులు, తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు గట్ల రమాశంకర్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు సతీష్,వివిధ సంఘాల నాయకులు రమణాచారి, బూర వెంకటేశ్వర్లు, భూపతి రాములు,పోలే బోయిన కిరణ్, పేర్ల నాగయ్య, నల్లెడ మాధవరెడ్డి, బుద్ధ సత్యనారాయణ, గుండాల సందీప్, ఎస్.కె అబ్దుల్ కరీం, సట్టు నాగయ్య, భయ్యా మల్లికార్జున్ యాదవ్, నవిలే ఉపేందర్, ఆవుల నాగరాజు, నేరెళ్ల మధు గౌడ్, దున్న శ్యామ్, బట్టు గోపి, పటేల్ నరసింహారెడ్డి, నారా బోయిన కిరణ్, స్వామి నాయుడు, ఉప్పల చారి తదితరులు పాల్గొన్నారు.

# హోండా నుంచి సరికొత్త కారు..

## దేశీయ మార్కెట్‌లో మరో మాడల్

హోండా కార్స్..దేశీయ మార్కెట్‌కు మరో మాడల్‌ను తీసుకొచ్చింది. ప్రీమియం హైబ్రిడ్ ఎస్‌యూవీ జెడ్‌ఆర్-వీ ఈ మాడల్‌ను పరిచయం చేసింది. జపాన్ నుంచి దిగుమతి చేసుకొని దేశీయంగా విక్రయించనున్న ఈ కారు ప్రారంభ ధర రూ.47.99 లక్షలుగా నిర్ణయించింది. ఈ ధరలు న్యూఢిల్లీ షోరూంనకు సంబంధించినవి. కేవలం 7.9 సెకండ్లలో 100 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోనున్న ఈ కారు లీటర్ పెట్రోల్‌కు 22.80 కిలోమీటర్ల మైలేజీ ఇవ్వనున్నది.

# 12 మంది జూదరుల అరెస్ట్

- రూ.26 వేల నగదు, 11ఫోన్లు సీజ్
- అసాంఘిక కార్యకలాపాలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదు
- చిగురు మామిడి ఎస్సై జగదీశ్వర్

**హుస్నాబాద్ జులై 26 రవీందర్ ప్రజా తీర్పు**



అసాంఘిక కార్యకలాపాలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదని చిగురు మామిడి ఎస్ఐ జగదీశ్వర్ హెచ్చరించారు. శనివారం రాత్రి పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించి 12 మంది జూదరులను చాకచక్యంగా పట్టుకున్నట్లు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం... చిగురుమామిడి మండల పరిధిలోని రేకొండ గ్రామంలో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న పేకాట స్థావరంపై చిగురు మామిడి ఎస్సై జగదీశ్వర్ ఆధ్వర్యంలో శనివారం అర్ధరాత్రి మెరుపు దాడి నిర్వహించారు.నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు జరిపిన ఈ దాడిలో మొత్తం 12మంది పేకాటరాయుళ్లను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని అరెస్ట్ చేశారు.వారి వద్ద నుండి 26వేల రూపాయల నగదుతోపాటు,జూదానికి ఉపయోగిస్తున్న 11స్మార్ట్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ఎస్సై జగదీశ్వర్ హెచ్చరించారు.నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

# సీఎఫ్‌జీ ఇండియా ఎండీగా రాజేశ్



అమెరికాలో అతిపెద్ద ఫైనాన్షియల్ ఇనిస్టిట్యూట్ సంస్థల్లో ఒకటైన సిటిజెన్స ఫైనాన్షియల్ గ్రూపు అనుబంధ సంస్థయైన సిటిజెన్ ఫైనాన్షియల్ గ్రూపు(సీఎఫ్‌జీ) ఇండియా గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్(జీసీసీ) మేనేజింగ్ డైరెక్టర్‌గా రాజేశ్ మణి నియమితులయ్యారు. ఆర్థికసేవలు, టెక్నాలజీ విభాగాల్లో రెండు దశాబ్దాలకు పైగా అనుభవం ఉన్న రాజేశ్..గ్లోబల్ టెక్నాలజీ ఆర్గనైజేషన్‌లో ఉన్నతాధికారిగా సేవలు అందించారు. ఈ సందర్భంగా రాజేశ్ మాట్లాడుతూ..సీఎఫ్‌జీ ఇండియాలో చేరడం చాలా సంతోషంగా ఉన్నదని, బ్యాంకింగ్ లో వచ్చే మార్పులకు అనుగుణంగా టెక్నాలజీ సేవలను అందించాల్సివుంటుందన్నారు.

# ఐస్‌మేక్‌లో జపాన్ సంస్థ180 కోట్ల పెట్టుబడి

పారిశ్రామిక, వాణిజ్య రిఫ్రిజరేషన్ పరిష్కారాల్లో అగ్రగామి సంస్థల్లో ఒకటైన ఐస్‌మేక్ రిఫ్రిజరేషన్ లిమిటెడ్..జపాన్‌కు చెందిన గెలిటీ హోల్డింగ్స్ కో.లిమిటెడ్ రూ.180 కోట్ల పెట్టుబడులు పెట్టింది. ఈ నిధులను ఉత్పత్తి సామర్థ్య విస్తరణకు, కార్యకలాపాల ఆధునీకరణకు వినియోగించనున్నట్టు ప్రకటించింది

**12 వేల కోట్ల నిధుల సేకరణలో ఎన్‌టీపీసీ**

దేశీయ విద్యుత్ ఉత్పత్తిలో అగ్రగామి ప్రభుత్వరంగ సంస్థయైన ఎన్‌టీపీసీ భారీ స్థాయిలో నిధులను సేకరించడానికి సిద్ధమైంది. నాన్-కన్వర్టబుల్ డిబెంచర్లను జారీ చేయడం ద్వారా గరిష్ఠంగా రూ.12 వేల కోట్ల వరకు నిధులను సమీకరణకు కంపెనీ బోర్డు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.

# విద్యార్థులను వేధిస్తున్న ప్రిన్సిపాల్..శ్రీలత

## ఈ ప్రిన్సిపల్ మాకొద్దు అంటున్న విద్యార్థులు

**(ఎర్రోజు విష్ణు చారి సిద్దిపేట ప్రజా తీర్పు ప్రతినిధి) జులై 26**

సిద్దిపేట కే సిఆర్ నగర్ లోని మహాత్మ జ్యోతిభా పూలె వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాల హాస్టల్ లోఉండే పిల్లన్ని పలుమార్లు ఇబ్బందులకు గురిచేస్తున్న ప్రిన్సిపాల్ శ్రీలత,ను వెంటనే సస్పెండ్ చేయాలని విద్యార్థులు,డిమాండ్ చేశారు 26/7/26 రోజున మరొమారు విద్యార్థులను ఇబ్బందికి గురి చేయగా విద్యార్థులు హాస్టల్ నుండి బైటకు వచ్చి రోడ్డు మీది నుండి పాత బస్టాండ్ వరకు నడుచుకుంటూ వస్తున్న విద్యార్థులకు సంగీభావంగా విద్యార్థులతో కలిసి దీ=హాం నాయకులు పాత బస్టాండ్ వద్ద ధర్నా నిర్వహించారు. గతంలో కూడా ఇలాంటి సంఘటనలు ఎన్నో జరిగిన అధికారుల నిర్లక్ష్యం వల్ల మళ్ళీ ఇదే పునరావృతం అయినట్టు తెలుస్తుంది, గతంలో ఇదే పాఠశాలలో ఫుడ్ పాయిజన్ అయినా కూడా గుట్టు చప్పుడు కాకుండా, ఎవరిపై చర్యలు తీసుకోకుండా, పై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారు, పై అధికారులు మమ్మల్ని ఎవరు ఏమంటారుఅని శ్రీలత ప్రిన్సిపల్ ధీమాగా ఉన్నట్టు తెలుస్తుంది, ప్రిన్సిపల్ ను



వెంటనే విధుల నుండి సస్పెండ్ చేయాలని దీ=హాం నాయకులు డిమాండ్ చేయడం జరిగింది. అనేక పాఠశాలలో కూడా, ఇలాంటి సంఘటనలు జరిగినప్పటికీ పై అధికారులు చూసి చూడనట్టు నిర్లక్ష్యంగా ఉండడం తో , మాకేంటి మేము ఎలా చేసినా చెల్లుతుంది అన్న ధీమా లో ఉంటున్నారు, ఈ కార్యక్రమంలో దీ=హాం నాయకులు రెడ్డి యాదగిరి కంకటి నవీన్ గౌడ్ ఇరుగంటి రమేష్ గుండెల్లి నాగరాజు అప్పాలా శేఖర్ గుర్రం సతీష్ రెడ్డి గొల్లపల్లి రాజశేఖరరెడ్డి చెట్టుపల్లి భానుచందర్ మార్క భార్గవ్ ఘనపురం సాయి కుమార్ తదితరులు పాలొగొన్నారు,

# వైభవ్, మయాంక్ ధాటికి చేతులెత్తేసిన జింబాబ్వే.. 3-0తో సిరీస్ టీమిండియా కైవసం..!

వరసగా రెండు సిరీస్‌లలో క్లీన్‌స్వీప్‌కు గురైన భారత జట్టు పంజా విసిరింది. ఛాంపియన్ ఆటతో దుమ్మురేపి జింబాబ్వేను వైట్‌వాష్ చేసి తామేంటో నిరూపించింది. నామమాత్రమైన మూడో టీ20లో వైభవ్ సూర్యవంశీ(81) పిడుగల్లే విరుచుకుపడగా.. బంతితో మయాంక్ యాదవ్(3-29) ఆతిథ్య జట్టును దెబ్బకొట్టాడు. టాపార్డర్ వైఫల్యంతో ఏదిశలోనూ లక్ష్యం దిశగా సాగని జింబాబ్వే రియాన్ బర్ల్(54 నాటౌట్)అర్ధశతకంతో రాణించగా ఆలౌట్ ప్రమాదం తప్పించుకున్నా హ్యాట్రిక్ ఓటమితో సిరీస్ సమర్పించుకుంది. టీ20 ఫార్మాట్లో మళ్లీ జోరందుకున్న భారత జట్టు 3-0తో జింబాబ్వేపై సిరీస్ గెలుపొందింది. వరసగా రెండు మ్యాచుల్లో విజయంతో క్లీన్‌స్వీప్‌పై కన్నేసిన టీమిండియా టాప్ గేర్‌లో ఆడి ఆతిథ్య జట్టును చిత్తు చేసింది. హరారే స్పోర్ట్స్ క్లబ్‌లో తొలుత వైభవ్ సూర్యవంశీ(81) తుఫాన్ ఇన్నింగ్స్‌తో భయపెట్టగా.. అనంతరం బంతితో మయాంక్ యాదవ్(3-29) వణికించాడు. టాపార్డర్ కుప్పకూలడంతో పవర్ ప్లేలోనే ఓటమి అంచున నిలిచిన జింబాబ్వే 157కే పరిమితమైంది. దాంతో, ఐర్లాండ్, ఇంగ్లండ్ చేతిలో ఓటములతో విమర్శలపాలైన శ్రేయాస్ అయ్యర్ కెప్టెన్‌గా మొట్టమొదటి సిరీస్ గెలిచి నవ్వు ముఖం పెట్టాడు.



### తొలి బంతికే

భారీ ఛేదనలో మయాంక్ యాదవ్(3-29) తొలి బంతికే ఓపెనర్ బ్రియాన్ బెన్నెట్(0)ను వెనక్కి పంపాడు. ఆచితూచి ఆడుతున్న డియాన్ మోయర్స్(19), సికిందర్ రజా(0) లను యశ్ ఠాకూర్ ఒకే ఓవర్లో ఔట్ చేశాడు. ఈ ఇద్దరిని వరస బంతుల్లో పెవిలియన్ చేర్చిన యశ్ హ్యాట్రిక్‌పై నిలిచాడు. కానీ, రియాన్ బర్ల్(54 నాటౌట్) వస్తూనే బౌండరీ సాధించాడు. బర్ల్‌తో వికెట్ కాచుకున్న బెన్ కరాన్(20)ను బిష్ణోయ్ బోల్తా కొట్టించగా ఆతిథ్య జట్టు పీకల్లోతు కష్టాల్లో పడింది. ఓవైపు వికెట్లు పడుతున్నా మధ్వేరా(28)తో కలిసి ఒంటరిపోరాటం చేసిన బర్ల్ అర్ధశతకంతో అజేయంగా నిలిచాడు. జింబాబ్వే 157కే పరిమితవ్వడంతో 35 పరుగుల తేడాతో టీమిండియా విక్టరీ కొట్టింది.

### వైభవ్ మళ్లీ దంచేయగా

టాస్ గెలిచిన బ్యాటింగ్ తీసుకున్న భారత జట్టుకు శుభారంభ దక్కలేదు. ఓపెనర్ అభిషేక్ శర్మ(2) మరోసారి ముజరబని ఓవర్లో వెనుదిరగగా.. వైభవ్ సూర్యవంశీ(81), ఇషాన్ కిషన్(29) కీలక భాగస్వామ్యం నిర్మించారు. పవర్ ప్లేలో వికెట్ నష్టానికి 64 రన్స్ చేసింది. జింబాబ్వే బౌలర్లపై అటాకింగ్ గేమ్‌తో విరుచుకుపడిన ఆడిన ఈ ద్వయం హాఫ్ సెంచరీ భాగస్వామ్యం నెలకొల్పింది. ఈ క్రమంలోనే వైభవ్ అంతర్జాతీయ టీ20ల్లో రెండో అర్ధ శతకం సాధించాడు.

### వైభవ్ సూర్యవంశీ(81)

సికిందర్ రజా ఓవర్లో ఇషాన్ బౌల్డయ్యాక.. కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్(27)తో కలిసి చెలరేగాడు వైభవ్. సిక్సర్లతో చెలరేగుతూ శతకానికి చేరువైన అతడిని మధ్వేరె పెవిలియన్ చేర్చగా జింబాబ్వే బౌలర్లు ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం తిలక్ వర్మ(11 నాటౌట్) జతగా గేర్ మార్చాలనుకున్న అయ్యర్‌నుఎవాన్స్ బోల్తా కొట్టించాడు. రింకూ సింగ్(25) రెడు ఫోర్లు, ఒక సిక్సర్‌తో మెరవగా టీమిండియా నిర్ణీత ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 192 పరుగులు చేసింది.

# మూడు రోజులుగా ఏమీ తినలే.. ఈ మెడల్‌ను నా కుటుంబానికి అంకితమిస్తున్నా..!

కామన్వెల్త్ క్రీడల్లో వరసగా మూడోసారి స్వర్ణంతో చరిత్ర సృష్టించిన మీరాబాయి చాను (వీఱతీఖఎఖఱ జష్ట్రుఅబ) యావత్ దేశాన్ని సంబురాల్లో ముంచెత్తింది. 48 కిలోల విభాగంలో సత్తా చాటిన మీరాబాయి.. గ్లాస్గోలో భారత్‌కు తొలి స్వర్ణాన్ని అందించింది. పోడియం మీద పతకం అందుకుంటున్న సమయంలో జాతీయ గీతం వింటున్నప్పుడు కలిగే అనుభూతికి మరోది సాటిరాదంటోంది వెయిట్‌లిఫ్టర్. హ్యాట్రిక్ గోల్డ్‌మెడల్స్‌తో తనకు తానే సాటి అని నిరూపించుకున్న మీరాబాయి ఈసారి గెలిచిన పతకాన్ని కుటుంబానికి అంకితమిచ్చింది. గ్లాస్గోలో జరుగుతున్న కామన్వెల్త్ క్రీడల్లో దేశానికి తొలి గోల్డ్‌మెడల్ అందించింది మీరాబాయి చాను. 48 కిలోల విభాగంలో ప్రత్యర్థులను తోసిరాజని అగ్రస్థానం నిలబెట్టుకున్న చాను.. బరువును అదుపులో ఉంచుకునేందుకు కడుపు మాడ్చుకుందట. ఈ విషయాన్ని గోల్డ్ ఖరారయ్యాక వెల్లడించిందామె. 'మూడు రోజులుగా ఏమీ తినలేదు. ఎందుకంటే నా బరువును అదుపులో ఉంచుకోవడం చాలా కష్టం. అందుకే అలా ఖాళీ కడుపుతోనే ఉన్నా. ఈ స్వర్ణాన్ని నా కుటుంబానికి అంకితమిస్తున్నా. వరసగా మూడోసారి కామన్వెల్త్ పసిడి గెలిచినందుకు చాలా సంతోషంగా ఉంది. నేను ఎంత ఆనందంగా ఉన్నానో మాటల్లో చెప్పలేను. భారత దేశం కోసం, భారత వెయిట్‌లిఫ్టింగ్ సమాఖ్య కోసం గోల్డ్ మెడల్ సాధించినందుకు నాకు చాలా గర్వంగా ఉంది. నాకిది



చాలా పెద్ద విషయం' అని చాను భావోద్వేగంతో చెప్పింది.



# మీరాబాయి చాను హ్యాట్రిక్.. దేశానికి తొలి స్వర్ణం అందించిన వెయిట్‌లిఫ్టర్..!

గ్లాస్గో వేదికగా జరుగుతున్న కామన్వెల్త్ గేమ్స్‌లో భారత వెయిట్‌లిఫ్టర్ మీరాబాయి చాను (వీఱతీఖఎఖఱ జష్ట్రుఅబ) దేశానికి తొలి స్వర్ణం అందించింది. ఆదివారం జరిగిన మహిళల 48 కిలోల విభాగంలో సత్తా చాటిన మీరాబాయి అగ్రస్థానంలో పసిడి వెలుగులు విరజిమ్మింది. ఆసియా క్రీడలే తన అసలైన లక్ష్యమని, కామన్వెల్త్‌లో వందశాతం ప్రయత్నిస్తానో లేదోనని చెప్పిన ఆమె అందరి అంచనాలు అందుకుంటూ ఈ టోర్నీలో వరసగా మూడోసారి గోల్డ్‌మెడల్‌తో మురిసిపోయింది. కామన్‌వెల్త్ క్రీడల్లో వెయిట్‌లిఫ్టర్ మీరాబాయి చాను తన ఆధిపత్యాన్ని కొనసాగించింది. 2018, 2022లో పసిడి పతకం కొల్లగొట్టిన మీరాబాయి గ్లాస్గోలోనూ పట్టువదల్లేదు. ఫైనల్లో బరువులు ఎత్తిన భారత స్టార్ ఈ ఎడిషన్‌లో దేశానికి తొలి స్వర్ణం అందించింది. ఇదివరకు 82 కిలోలతో కామన్వెల్త్‌లో రికార్డు నెలకొల్పిన మీరాబాయి..క్లీన్ అండ్ జెర్క్ విభాగంలో తొలి ప్రయత్నంలో విఫలమైంది. రెండోసారి తడబడకుండా 82 కిలోలు, మూడో ప్రయత్నంలో 85 కిలోలు ఎత్తి సరికొత్త రికార్డు సాధించింది. అనంతరం 105 కిలోలను సైతం అవలీలగా ఎత్తిన మీరాబాయి పసిడి పతకంతో మువ్వన్నెల జెండాను రెపరెపలాడించింది. తద్వారా భారత్ పతకాల సంఖ్య మూడుకు చేరింది. మీరా కంటే ముందు వెయిట్‌లిఫ్టింగ్‌లోనే చనంబమ్ రిషికాంత సింగ్ (జ=అంష్ట్రఅఝత్ఝ ాఱఅస్త్రష్ట్ర) రజతంతో మెరిశాడు. పురుషుల 60 కిలోల విభాగంలో సత్తా చాటిన అతడు రెండోస్థానంతో సరిపెట్టుకున్నాడు. కామన్వెల్త్ రికార్డు నెలకొల్పిన రిషికాంత సింగ్ పసిడి వేటలో వెనకబడి.. వెండి వెలుగులు విరజిమ్మాడు. మలేషియా వెయిట్‌లిఫ్టర్ మొహమద్ అనిక్ బిన్ కస్దాన్ స్వర్ణం ఎగరేసుకుపోయాడు. రిషికాంత్, మొహమూద్‌లు.. ఇద్దరూ విజయవంతంగా 121 కిలోలు ఎత్తడం ఈ క్రీడల చరిత్రలో ఇదే మొదటిసారి.

# ఆస్ట్రేలియాతో 23 ఏళ్లలో తొలి సిరీస్.. బంగ్లాదేశ్ స్క్వాడ్ ఇదే..!

ఇటీవలే జింబాబ్వే చేతిలో టెస్టు సిరీస్ కోల్పోయిన బంగ్లాదేశ్ (దీఖఅస్త్రశ్రీఖసవంష్ట్ర) ఈసారి ఆస్ట్రేలియా (ూబర్‌తీఖశ్రీఖ) పర్యటనకు సిద్ధమవుతోంది. ఆగస్టులో కంగారూలతో రెండు టెస్టుల సిరీస్ నేపథ్యంలో ఆదివారం బంగ్లా సెలెక్టర్లు స్క్వాడ్‌ను ప్రకటించారు. నజ్ముల్ హుసేన్ శాంటో సారథిగా 15 మందితో కూడిన బృందాన్ని ఎంపిక చేశారు. సీనియర్ ఆటగాడు లిటన్ దాస్, పేసర్లు నహిద్ రానా, తంజిమ్ హసన్ షకీబ్‌లు గాయాల బారిన పడడంతో తొలి టెస్టుకు మాత్రమే స్క్వాడ్‌ను ఎంపిక చేశామని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (దీజదీ) వెల్లడించింది. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 2025-27 సైకిల్‌లో భాగంగా పటిష్టమైన ఆస్ట్రేలియాను ప్రధాన పేసర్లు లేకుండానే బంగ్లాదేశ్ ఢీకొట్టనుంది. ఇటీవల నిలకడగా రాణిస్తున్న నహిద్ రానా, తంజిమ్ హసన్ షకీబ్‌లు గాయాలతో అందుబాటులో లేరు. అలానే.. సీనియర్ బ్యాటర్ లిటన్ దాస్ సైతం తొడ కండరాల గాయం నుంచి కోలుకుంటున్నాడు. దాంతో, వీరు ఫిట్‌నెస్ సాధించేందుకు సమయం పట్టనుంది. అందుకని ముందుగా తొలి టెస్టుకు మాత్రమే సెలెక్టర్లు స్క్వాడ్‌ను ప్రకటించారు. నజ్ముల్ హుసేన్ శాంటో కెప్టెన్‌గా 15 మందితో కూడిన బృందాన్ని ఆదివారం ఎంపిక చేశారు.



# పారితోషికంగా 20కోట్లు?

ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలోని టాప్ 5 హీరోయిన్లలో సాయిపల్లవి కచ్చితంగా ఉంటారు. ఇప్పటివరకూ సాయిపల్లవి రిజక్ట్ చేసిన సినిమాలు ఉన్నాయి గానీ, సాయిపల్లవిని రిజక్ట్ చేసిన సినిమాలు లేవు. దటీజ్ సాయిపల్లవి. ఆమెను మెప్పించాలంటే ముందు మంచి కథతో వెళ్లాలనేది దేశవ్యాప్తంగా ఉన్న దర్శకనిర్మాతల మాట. కథకు, పాత్రకూ తొలిప్రాధాన్యతనిచ్చే సాయిపల్లవి.. అసలు పారితోషికం ఎంత తీసుకుంటుంది? అనేది మాత్రం చాలామందికి తెలీదు. కానీ ప్రస్తుతం బీటౌన్ సమాచారం ప్రకారం నితేష్ తివారీ దర్శకత్వంలో ఆమె నటిస్తున్న 'రామాయణ' చిత్రానికి రెండు భాగాలకు గాను రూ.20 కోట్లను ఆమె రెమ్యునరేషన్‌గా అందుకుంటున్నదని తెలిసింది. అంటే సినిమా పదికోట్లన్నమాట. ఈ స్థాయి పారితోషికం అందుకునే తారలు ఇండియాలో అరుదు.



# హైదరాబాదీలను ప్రేమిస్తారు

ఎంసీ హరి, వేద జలంధర్, మనోజ్, శశిధర్ ప్రధానపాత్రలు పోషించిన విభిన్న కథాచిత్రం 'అమీర్ లోగ్'. రమణారెడ్డి సోమ దర్శకుడు. మాధవిరెడ్డి సోమ నిర్మాత. స్పిరిట్ మీడియా సంస్థ ద్వారా రానా దగ్గుబాటి ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నారు. ఆగస్ట్ 21న సినిమా విడుదల కానున్నది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన ఈవెంట్‌లో ఈ సినిమాలోని 'అవ్వల్ దావత్..' సాంగ్‌ని మేకర్స్ విడుదల చేశారు.'హైదరాబాదీల మంచి మనసుల్ని తెరపై ఆవిష్కరించాలనే ఉద్దేశంతో తయారు చేసుకున్న కథ 'అమీర్ లోగ్'. శ్రేయోభిలాషులకు సినిమా చూపిస్తే అభినందించారు. డబ్బున్నవారు అమీర్ లోగా?.. సంతోషంగా ఉండేవారు అమీర్ లోగా? అన్నది ఈ చిత్రం చూసిన వారికి అర్థమవుతుంది. ఈ సినిమా చూశాక హైదరాబాద్ మనుషులపై ప్రేమ, గౌరవం మరింత పెరుగుతుంది' అని దర్శకుడు రమణారెడ్డి చెప్పారు. ఇంకా నిర్మాత మాధవిరెడ్డి, సంగీత దర్శకుడు స్మరణ్‌సాయి, నటి వేద జలంధర్, నటులు ఎంసీ హరి, మనోజ్ తదితరులు మాట్లాడారు.



# మిరాయి భామ కొరియన్ గాళ్‌గా మారితే.. ట్రెండింగ్‌లో రితికానాయక్ స్టిల్స్



అశోకవనంలో అర్జుణ కళ్యాణం సినిమాలో సెకండ్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో మెరిసి తెలుగులో మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది రితికా నాయక్. ఆ తర్వాత మిరాయి సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకుంది. ఈ బ్యూటీ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టింది. వీటిలో ఒకటి డ్యుయెట్ కాగా.. మరో సినిమా కొరియన్ కనకరాజు. ఇండో-కొరియన్ హార్రర్ కామెడీ నేపథ్యంలో వరున్ తేజ్ హీరోగా నటిస్తున్న చిత్రం కొరియన్ కనకరాజు. మేర్లపాక గాంధీ డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ మూవీ ఆగస్టు 7న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ భామ రీసెంట్‌గా కొన్ని ఫోటోలను నెట్టింట దర్శనమిచ్చి అందరినీ మెస్మరైజ్ చేస్తోంది. వైబ్రాంట్ ఫ్లోరల్ స్కర్ట్, వైట్ షర్ట్ వేసుకున్న రితికా నాయక్ గోల్డెన్ కలర్ జ్యువెలరీతో తళుక్కున మెరుస్తూ కెమెరాకు ఫోజులిచ్చింది. మిరాయి బ్యూటీ కొరియన్ గర్ల్‌గా మారితే ఇలా ఉంటుందని చెప్పకనే చెబుతూ కుర్రకారు గుండెలను పిండేస్తుంది రితికానాయక్. చబ్బీచబ్బీగా క్యూట్ లుక్ స్టిల్స్ సోషల్ మీడియాలో రౌండప్ చేస్తున్నాయి.



చీరకట్టులో కళ్ళు చెదరగొడుతున్న లెనిన్ బ్యూటీ భాగ్యశ్రీ బోర్సే

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020